మన క్రాంతి

KR TV

ఇది వాస్తవ పత్రిక...

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :142 | మంగళవారం 22 ఏప్రిల్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-



WE ARE HIRING!

+91 928 104 1008



Content Writers
District Reporters
Mandal Reporters
Advertising Executives
Constituency Reporters
Male & Female Reporters
APPLY NOW

Email Your Resume To:
krtv.md@gmail.com


# ప్రధాని మోడీతోనే రాజ్యాంగానికి ముప్పు..

## సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

ప్రధాని మోడీ తోనే రాజ్యాంగానికి ప్రమాదం ముప్పు ఉందని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని ఎంఎంఆర్ గార్డెన్ లో తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం 4వ రాష్ట్ర మహాసభలు ప్రారంభమయ్యాయి. ఈ సభలకు ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ పాల్గొన్నారు. శంషాబాద్ బస్టాండ్ నుండి వందలాదిమంది కార్మికులతో భారీ ర్యాలీలో సభ ప్రాంగణానికి చేరుకున్నారు.



2 లో

# రైతులకు నీరసం, మంత్రులకు హెలికాప్టర్ ప్రయాణాలు

## : హరీష్ రావు విమర్శ



2 లో

రాష్ట్రంలోని వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభంలో ఉండగా, ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. సోమవారం పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల రాష్ట్రంలోని 13 జిల్లాల్లో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని, కానీ ప్రభుత్వం నుంచి స్పందన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వానాకాలం రైతుబంధు నిధుల రూపంలో రూ .8,000 కోట్లు, యాసంగి రైతుబంధుకు రూ .5,000 కోట్లు – మొత్తంగా రూ . 13,000 కోట్లు ప్రభుత్వం ఇవ్వలేదని ఆరోపించారు. అలాగే, రైతు రుణమాఫీ ప్రక్రియ కూడా అర్ధాంతరంగా నిలిచిపోయిందని, ఇప్పటివరకు కేవలం 45 శాతం వరకు మాత్రమే అమలు చేసినట్లు తెలిపారు.

# మోదీ పర్యటనతో అమరావతి పనులు ఊపందుకుంటాయి : ఏపీ మంత్రులు



2 లో

# హైదరాబాద్‌కు రండి మీ ఉత్పత్తులు ఇక్కడ తయారు చేయండి

తెలంగాణ పెట్టుబడి అవకాశాలను ప్రపంచానికి చాటిన సీఎం రేవంత్ రెడ్డి

జపాన్ వరల్డ్ ఎక్స్‌పోలో రాష్ట్ర పెట్టుబడి ప్రణాళికలు వెల్లడి

“హైదరాబాద్‌కు రండి” - వరల్డ్ ఎక్స్‌పోలో జపాన్ కంపెనీలకు సీఎం రేవంత్ ఆహ్వానం

తెలంగాణ - జపాన్ మధ్య భాగస్వామ్యానికి నూతన దిశ: వరల్డ్ ఎక్స్‌పోలో కీలక సమావేశాలు

ఫ్యూచర్ సిటీ, డ్రై పోర్ట్, గ్రీన్ వే పెట్టుబడుల ఆకర్షణకు తెలంగాణ ప్రణాళికలు

టెలికాన్ తరపున వరల్డ్ ఎక్స్‌పోలో అద్భుత ప్రదర్శన - సీఎంలు, పారిశ్రామికవేత్తలతో కీలక చర్చలు

సుదీర్ఘ దృష్టితో తెలంగాణా - ఒసాకాలో పెట్టుబడుల మంత్రాలయంగా రాష్ట్ర ప్రతినిధి బృందం



2 లో

**తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణలో మరొక మైలురాయిగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్‌లో జరిగిన వరల్డ్ ఎక్స్‌పో 2025 వేదికగా రాష్ట్ర పెట్టుబడి అవకాశాలను ప్రపంచానికి చాటి చెప్పారు. ఒసాకాలో జరిగిన ప్రతిష్ఠాత్మక ఎక్స్‌పో 2025 లో ముఖ్యమంత్రి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం భాగస్వామిగా పాల్గొంది. వివిధ రంగాలకు చెందిన వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలతో విడివిడిగా సమావేశమయ్యారు. పెట్టుబడులకు రాష్ట్రంలో ఉన్న అపార అవకాశాలను వారితో సుదీర్ఘంగా చర్చించారు.**

ఈ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వరల్డ్ ఎక్స్‌పో 2025లో భారతదేశం నుంచి మొట్టమొదటిగా పాల్గొన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, ఇది గర్వకారణమని తెలిపారు. తెలంగాణ – జపాన్ మధ్య ఉన్న చారిత్రక స్నేహ బంధాన్ని దీర్ఘకాలిక భాగస్వామ్యంగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్తు ప్రణాళికలను రూపుదిద్దుకునే దిశగా కలిసి పనిచేయాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.

సులభతర పారిశ్రామిక విధానం, స్థిరమైన పాలన, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు తెలంగాణకు పెట్టుబడులకు ఆకర్షణగా నిలుస్తున్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. “హైదరాబాద్‌కు రండి, మీ ఉత్పత్తులు ఇక్కడ తయారు చేయండి. భారత మార్కెట్‌తో పాటు ప్రపంచ దేశాలకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకోండి” అంటూ జపాన్ కంపెనీలను ఆహ్వానించారు. తెలంగాణ – జపాన్ మధ్య ఉన్న మంచి సంబంధాలను మరింత బలోపేతం చేస్తూ, ఒసాకా బేలో సూర్యోదయం లాంటి కొత్త అధ్యాయానికి ఇది నాంది కావచ్చని అభిప్రాయపడ్డారు. తెలంగాణ, ఒసాకా, అంతర్జాతీయంగా మిగతా భాగస్వాములతో కలసి అద్భుత భవిష్యత్తును నిర్మిద్దామని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

# కేటీఆర్‌పై నమోదైన కేసును కొట్టివేసిన హైకోర్టు



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూరు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసును తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. మూసీ ప్రక్షాళన పేరుతో రేవంత్ ప్రభుత్వం రూ. 25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందని గతంలో కేటీఆర్ ఆరోపించారు. దాంతో కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ గత ఏడాది సెప్టెంబర్‌లో ఉట్నూరు పోలీస్‌స్టేషన్‌లో కేటీఆర్‌పై ఫిర్యాదు చేసింది.దాంతో పోలీసులు ఆయనపై 2024 సెప్టెంబర్ 30న కేసు నమోదు చేశారు. పలు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదైంది. అయితే తనపై తప్పుడు కేసు నమోదు చేశారని, ఆ కేసును కొట్టివేయాలని కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసుకు సంబంధించి ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు జడ్జి జస్టిస్ కె లక్ష్మణ్ తాజా తీర్పు వెలువరించారు. కేటీఆర్‌పై కేసును కొట్టివేస్తున్నట్లు తన తీర్పులో పేర్కొన్నారు.

# దమ్ముంటే అక్కడికి రా

## : కేటీఆర్‌కు ఈటల సవాల్

బీఆర్ఎస్ , కాంగ్రెస్ ఒకరికొకరు ప్రతిపక్షం అని చెప్పుకుంటారు.. బీజేపీ వేగాన్ని తట్టుకోలేక మీదికి కొట్టుకుంటూ లోపల కలిసి ఉంటారని ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఎమ్ఐఎమ్, బీఆర్ఎస్ , కాంగ్రెస్ అన్నీ కుటుంబ పార్టీలని.. బీజేపీ ఒక్కటే ప్రజాస్వామ్య పార్టీ అని చెప్పారు. చాయ్ అమ్ముకునే వ్యక్తిని బీజేపీ ప్రధాన మంత్రిని చేసిందని గుర్తుచేశారు. ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్మును రాష్ట్రపతిగా నిలబెడితే ఓడిపోతామని తెలిసి కూడా తట్టుకోలేక పోటీ పెట్టారని అన్నారు. దళిత బిడ్డ రామ్‌నాథ్ కోవింద్ మీద కూడా పోటీ పెట్టారని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎమ్ఐఎమ్ పార్టీలన్నీ ఒకే తాను ముక్కలని చెప్పారు. ప్రస్తుతం బెంగాల్‌లో ఏం జరుగుతుందో అందరూ చూస్తున్నారు.. హైదరాబాద్ కూడా అలా మారాలంటే ఎమ్ఐఎమ్‌కు ఓటు వేయాలని కార్పొరేటర్లకు సూచించారు. హైదరాబాద్‌లో వక్ఫ్ పేరు మీద వేల కుటుంబాలు కన్నీళ్లు పెడుతున్నాయని అన్నారు.



2 లో

# కేసీఆర్, కార్యకర్తల మధ్య వారధిగా నిలుస్తా

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ కార్యకర్తల మధ్య తమను వారధిగా నిలుస్తానని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. పార్టీ కార్యకర్తలే తెలంగాణను కాపాడే అసలైన శక్తి అని ఆమె హితవు పలికారు. కార్యకర్తలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లే బాధ్యతను తనదిగా భావిస్తున్నానని స్పష్టం చేశారు.



2 లో

# లక్ష కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయింది: మంత్రి ఉత్తమ్

రాష్ట్రానికి సాగునీటి ప్రాధాన్యం ఎంతో ఉన్నప్పటికీ, గత ప్రభుత్వ చర్యలు విఫలమయ్యాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. నిజామాబాద్‌లో జరిగిన రైతు మహోత్సవ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం రూ.లక్ష కోట్లకు పైగా అప్పు తెచ్చి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించినప్పటికీ, అది మూడు ఏళ్లకే విఫలమైందని పేర్కొన్నారు.



2 లో

# పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతారు కానీ.. ఓవైసీ దగ్గర వంగి వంగి సలాంలు కొడతారు!

- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు మజ్లిస్‌కు అండగా నిలబడుతున్నాయి
- కార్పొరేటర్‌లను ఓటు వేయకుండా బీఆర్ఎస్ పార్టీ బెదిరుస్తుంది
- ఏ ప్రాతిపదికన కేసీఆర్ పోటీ చేయడం లేదో చెప్పాలి
- ఓవైసీ దగ్గర వంగి వంగి సలాంలు కొడతారు – కిషన్ రెడ్డి



2 లో

## నేటిమాట

‘గతం మన చేతిలో ఉండకపోయినా, భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంటుంది.”



- డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం

# తెలంగాణ సచివాలయంలో నకిలీ ఉద్యోగుల వ్యవహారం

## - భద్రతపై సీఎం రేవంత్ సర్కార్ సీరియస్

తెలంగాణ సచివాలయంలో నకిలీ ఉద్యోగుల చొరబాటుతో కలకలం రేగింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంది. సచివాలయం లోపల భద్రతా ఏర్పాట్లపై ప్రభుత్వం సమీక్ష ప్రారంభించింది.జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ (జీఏడీ) ఆధ్వర్యంలో ప్రస్తుతం భద్రతపై విస్తృతంగా ఆరా తీస్తోంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాల్లో సీసీ కెమెరాల లేమిపై అధికార యంత్రాంగం ఆగ్రహం వ్యక్తం చేసింది. సచివాలయంలో ఇప్పటికే 246 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా, మరిన్ని 30 కెమెరాలను ఇన్‌స్టాల్ చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం .



2 లో

# మారిన పోలవరం డెడ్‌లైన్.. ఆరు నెలల ముందే పూర్తి..!

- ఆరు నెలల ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తి..
- గోదావరి పుష్కరాల నేపథ్యంలో 2027 జూన్ నాటికే పోలవరం పూర్తి..
- 2027 డిసెంబర్ నాటికి ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం లక్ష్యం..
- పుష్కరాల నేపథ్యంలో జూన్ లోనే పూర్తి చేస్తామన్న నిమ్మల..



2 లో

# తెలంగాణ తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం.. కానీ ఓ కుటుంబానికి మాత్రమే జాబ్స్ వచ్చాయి!

- ఖమ్మం జిల్లా మధిరలో మెగా జాబ్ మేళా
- ఒకేరోజు 5 వేల మందికి ఉపాధి
- ఉద్యోగాలు పొందిన వారికి నియామకపత్రాలు అందజేసిన డిప్యూటీ సీఎం భట్టి



2 లో

## హైదరాబాద్‌కు రండి, మీ ఉత్పత్తులు ఇక్కడ తయారు చేయండి.-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌లో 30,000 ఎకరాల విస్తీర్ణంలో 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణం జరుగుతోందని పేర్కొన్నారు. ఇది ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీ కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఇందులో భాగంగా జపాన్‌కు చెందిన మరుబెని కార్పొరేషన్‌తో కలిసి ఒక ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

హైదరాబాద్ చుట్టూ 370 కిలోమీటర్ల పొడవైన రీజనల్ రింగ్ రోడ్ , రేడియల్ రోడ్లు, ఔటర్ రింగ్ రోడ్ మధ్య ఉన్న జోన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ స్టోరేజ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, ఏరోస్పేస్ పరిశ్రమలకు అనుకూల వాతావరణం ఉందని తెలిపారు. అంతర్జాతీయ ఎగుమతుల కోసం సమీప ఓడరేవుతో అనుసంధానించే డ్రై పోర్ట్‌ను తెలంగాణలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

మూసీ నది పునరుజ్జీవంలో భాగంగా నది పొడవునా 55 కిలోమీటర్ల అర్బన్ గ్రీన్ వే అభివృద్ధికి జపాన్ నగరాలైన టోక్యో, ఒసాకాల శ్రేష్ఠమైన అనుభవాల నుంచి నేర్చుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, తెలంగాణ ఇప్పటికే ఐటీ, బయోటెక్నాలజీ రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధించిందని గుర్తుచేస్తూ, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ రంగాల్లో పెట్టుబడులకు అనువైన వాతావరణం రాష్ట్రంలో నెలకొన్నదని వివరించారు.

పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ మాట్లాడుతూ, నైపుణ్యాల శిక్షణతో పాటు నాణ్యత, క్రమశిక్షణకు అద్దం పట్టేలా 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇది ఉపాధి, వ్యాపార అవకాశాలను రెట్టింపు చేస్తుందన్నారు.

## పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతారు కానీ.. ఓవైసీ దగ్గర వంగి వంగి సలాంలు కొడతారు!

హైదరాబాద్ నగరంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పోటీ చేయకుండా మజ్లిస్‌కు అండగా నిలబడుతున్నాయని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికైన కార్పొరేటర్‌లను ఓటు వేయకుండా బీఆర్ఎస్ బెదిరుస్తుందన్నారు. అత్యధిక ఓట్లు ఉన్నా ఏ ప్రాతిపదికన పోటీ చేయడం లేదో చెప్పాలన్నారు. పచ్చి మతోన్మాద, రజాకారు మజ్లిస్‌కు సపోర్ట్ చేస్తున్న ఈ రెండు పార్టీలు సెక్యులర్ పార్టీలు ఎలా అవుతాయని ప్రశ్నించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో హైదారాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పరిధిలోని కాకార్పొరేటర్‌లతో కిషన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

'కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పోటీ చేయకుండా మజ్లిస్‌కు అండగా నిలబడుతున్నాయి. ఎన్నికైన కార్పొరేటర్‌లను ఓటు వేయకుండా బీఆర్ఎస్ పార్టీ బెదిరుస్తుంది. ఇది తమకు ఓటు వేసి గెలిపించిన ప్రజలను అవమానించడమే. ఎంఐఎం కోసం ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఓటు వేయలేదు. బీజేపీని ఓడించేందుకు ఈ రెండు పార్టీలు పోటీ చేస్తాయి. పచ్చి మతోన్మాద, రజాకారు మజ్లిస్‌కు సపోర్ట్ చేస్తున్న ఈ రెండు పార్టీలు సెక్యులర్ పార్టీలు ఎలా అవుతాయి. సెక్యులర్ అని రాహుల్ గాంధీ ఏ ముఖం పెట్టుకుని ప్రచారం చేస్తున్నారు. మజ్లిస్ పార్టీ రజాకర్ పార్టీ అవునా? కదా? రాహుల్ గాంధీ చెప్పాలి. మజ్లిస్ పార్టీ మోచేతి నీళ్లు ఎందుకు తాగుతున్నారు. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మజ్లిస్‌కు వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారు. 15 నిమిషాల సమయం ఇస్తే వందకోట్ల హిందువుల సంగతి చూస్తామన్న మజ్లిస్ పార్టీకి ఎందుకు మద్దతు ఇస్తున్నారో చెప్పాలి. బయట ఈ రెండు పార్టీలు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతారు కానీ ఓవైసీ దగ్గర వంగి వంగి సలాంలు కొడతారు' అని కిషన్ రెడ్డి మండిపడ్డారు.

'ఏ ప్రాతిపదికన కేసీఆర్ పోటీ చేయడం లేదో చెప్పాలి. ఎవరిని గెలిపించడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. కార్పొరేటర్‌లను పిలిచి ఓటు వేయొద్దని ఎందుకు బెదిరిస్తున్నారు. మీకు చీము నెత్తురు ఉంటే ఎంఐఎంకు బహిరంగంగా ఎందుకు ఓటు వేయరు. మీ బాస్ (ఒవైసీ)ను బుజగించేందుకు దూరంగా ఉండాలని నిర్ణయం. కాంగ్రెస్ పార్టీ పాత బస్తీలో డిపాజిట్ రాదని తెలిసినా పోటీ చేసింది.. ఇప్పుడు ఎందుకు పోటీ చేయడం లేదో చెప్పాలి. మజ్లిస్ పార్టీని తెలంగాణకు ముఖ్యమంత్రిని చేయడానికి ఈ రెండు పార్టీలు పోటీ పడుతాయి. ఇప్పటికే హైదారాబాద్ నగరంను ఎంఐఎంకు అప్పగించాయి' అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## లక్ష కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయింది: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును తాము పూర్తి చేస్తామని హామీ ఇస్తూ, ఇది నిర్మాణంలో ఉండి ఉంటే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు అమిత ప్రయోజనాలు ఉండేవని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ధాన్యం బోనస్‌లు త్వరలోనే విడుదల చేయనున్నట్టు తెలిపారు. నిజాంసాగర్ మరియు ఎస్ఆర్ఎస్పీ వంటి కీలక ప్రాజెక్టులు కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి చెందినవని గుర్తుచేశారు. జిల్లాలో మరిన్ని చెక్‌డ్యామ్‌లను మంజూరు చేయనున్నట్లు తెలిపారు.

రైతుబంధుతో పాటు మిగిలిన పథకాల్ని కొనసాగించాలి: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. పసుపు పంటకు మద్దతు ధర లభించాల్సిన అవసరం ఉందని, అప్పుడే పసుపు రైతుకు స్థిరమైన ఆదాయం ఉండగలదని వ్యాఖ్యానించారు.

గత ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని అమలు చేసినప్పటికీ, మిగిలిన పథకాలన్నింటినీ నిలిపివేసిందని ఆరోపించారు. ఈ ప్రభుత్వం పునరుద్ధరించిన పథకాలలో వ్యవసాయ యంత్రాల పంపిణీ ఒకటి అని తెలిపారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు త్వరలో పరిహారం చెల్లించనున్నట్లు తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించిన తుమ్మల, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఈ సాగు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయిల్‌పామ్ సాగు లాభదాయకమైందని, ఒక్క ఎకరం తోటతో నాలుగు ఎకరాల వరి పంట లాభాలు పొందవచ్చని వివరించారు.

## రైతులకు నీరసం, మంత్రులకు హెలికాప్టర్ ప్రయాణాలు: హరీష్ రావు విమర్శ

రాష్ట్రంలోని వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభంలో ఉండగా, ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. సోమవారం పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల రాష్ట్రంలోని 13 జిల్లాల్లో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని, కానీ ప్రభుత్వం నుంచి స్పందన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వానాకాలం రైతుబంధు నిధుల రూపంలో రూ .8,000 కోట్లు, యాసంగి రైతుబంధుకు రూ .5,000 కోట్లు %-% మొత్తంగా రూ . 13,000 కోట్లు ప్రభుత్వం ఇవ్వలేదని ఆరోపించారు. అలాగే, రైతు రుణమాఫీ ప్రక్రియ కూడా అర్ధాంతరంగా నిలిచిపోయిందని, ఇప్పటివరకు కేవలం 45 శాతం వరకు మాత్రమే అమలు చేసినట్లు తెలిపారు.

"మంత్రులు హెలికాప్టర్లలో ప్రయాణాలు చేస్తూ పర్యటనలు నిర్వహిస్తున్నా, రైతుల వద్దకు వెళ్లి ధైర్యం చెప్పే ప్రయత్నం చేయడం లేద"ని హరీష్ రావు విమర్శించారు. ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలో ఉండగా, రాష్ట్రంలోని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వ్యాఖ్యానించారు.

పంట నష్టాన్ని అంచనా వేసి, ఒక్క ఎకరాకు కనీసం రూ 20,000 నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి తక్షణం స్పందించాలని కోరారు.

## కేసీఆర్, కార్యకర్తల మధ్య వారధిగా నిలుస్తా: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుత ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు చేస్తూ, ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులున్నా అభివృద్ధిలో పురోగతి కనబడడం లేదని ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం "ఆత్మీయ భరోసా" పథకం పేరుతో పేదలను మోసం చేస్తోందని ఆరోపించారు. రుణమాఫీ, రైతు భరోసా వంటి కీలక పథకాలు ఇంకా 50%–%60 శాతానికి మాత్రమే అమలయ్యాయని ఆరోపించారు.

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కపై విమర్శలు చేస్తూ, అప్పులపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రభుత్వంపై ప్రశ్నలు వేస్తే బుకాయిస్తున్నారని, తెచ్చిన అప్పు ఎక్కడ ఖర్చు చేశారో తెలపాలని డిమాండ్ చేశారు. వేల కోట్ల విలువైన భూములను తక్కువ ధరకు తాకట్టు పెట్టిన ప్రభుత్వం రైతుల సంక్షేమం పేరిట అసలు ఉపయోగపడని వ్యయాలు చేస్తోందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

తెలంగాణ ఉద్యమం ఖమ్మం జిల్లా నుంచే ఉద్భవించిందని గుర్తుచేసిన కవిత, బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ అభివృద్ధికి శ్రీరామ రక్షగా నిలుస్తుందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుపై విమర్శలు చేస్తూ, ఆయన పార్టీ మారడం ద్రోహం అన్నారు. భవిష్యత్ ఉపఎన్నికల్లో ప్రజలు నిజమైన నాయకత్వానికి మద్దతు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

తెలంగాణను అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని కొనియాడిన కవిత, ఆయన ఒక్క క్షణం కూడా విశ్రాంతి లేకుండా ప్రజల కోసం పనిచేశారని అన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు.

ప్రజలు మోసపోకుండా, నిజాన్ని తెలుసుకుని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని ఆమె పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం బీఆర్ఎస్ పునరుద్ధరణకు కార్యకర్తలు మరింత శ్రమించాల్సిన అవసరం ఉందని సూచించారు.

## దమ్ముంటే అక్కడికి రా : కేటీఆర్‌కు ఈటల సవాల్

బీఆర్ఎస్ , కాంగ్రెస్ ఒకరికొకరు ప్రతిపక్షం అని చెప్పుకుంటారు.. బీజేపీ వేగాన్ని తట్టుకోలేక మీదికి కొట్టుకుంటూ లోపల కలిసి ఉంటారని ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఎమ్ఐఎమ్, బీఆర్ఎస్ , కాంగ్రెస్ అన్నీ కుటుంబ పార్టీలని.. బీజేపీ ఒక్కటే ప్రజాస్వామ్య పార్టీ అని చెప్పారు. చాయ్ అమ్ముకునే వ్యక్తిని బీజేపీ ప్రధాన మంత్రిని చేసిందని గుర్తుచేశారు. ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్మును రాష్ట్రపతిగా నిలబెడితే ఓడిపోతామని తెలిసి కూడా తట్టుకోలేక పోటీ పెట్టారని అన్నారు. దళిత బిడ్డ రామ్‌నాథ్ కోవింద్ మీద కూడా పోటీ పెట్టారని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎమ్ఐఎమ్ పార్టీలన్నీ ఒకే తాను ముక్కలని చెప్పారు. ప్రస్తుతం బెంగాల్‌లో ఏం జరుగుతుందో అందరూ చూస్తున్నారు.. హైదరాబాద్ కూడా అలా మారాలంటే ఎమ్ఐఎమ్‌కు ఓటు వేయాలని కార్పొరేటర్లకు సూచించారు. హైదరాబాద్‌లో వక్ఫ్ పేరు మీద వేల కుటుంబాలు కన్నీళ్లు పెడుతున్నాయని అన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ తాటాకు చప్పుళ్లకు భయపడేది కాదు బీజేపీ.. దేశహితం బీజేపీ సిద్ధాంతమని చెప్పారు. కార్పొరేటర్లారా చూస్తూ చూస్తూ బొందలపడకండి అని అన్నారు. 'బాంబుల మోతలు, ఎగిరిపడ్డ మాంసం ముద్దలు లేకుండా ఉండాలంటే బీజేపీకి మద్దతు ఇవ్వండి' అని పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రత, ఆడబిడ్డలను కాపాడాలని కోరుతున్నట్లు చెప్పారు. బీజేపీ ఏ నిర్ణయం తీసుకున్నా అది దేశం కోసమే అని అన్నారు. పదేళ్ల బీజేపీ పాలన మీద అబిడ్స్ చౌరస్తాలో చర్చకు రావాలని కేటీఆర్ కు సవాల్ చేశారు. అనవసరంగా పదే పదే కేంద్రం నిధులు ఇవ్వడం లేదని గగ్గోలు పెట్టడం, ఫాల్స్ మాటలు మాట్లాడటం కాదు.. దమ్మంటే చర్చకు చెబుతా అని ఛాలెంజ్ చేశారు. సీఎం, మంత్రులు ఇతర దేశాలకు వెళ్లినప్పుడల్లా వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తెచ్చామని గొప్పలు చెప్పుకోవడమే కానీ.. ఇప్పటివరకు ఒక్కటి రాలేదని అన్నారు.

## ఒక్క స్టూడెంట్‌ను ఇబ్బంది పెట్టినా ఊరుకోం.. ప్రయివేట్ మెడికల్ కాలేజీలకు మంత్రి హెచ్చరిక

ప్రయివేట్ మెడికల్ కాలేజీల మేనేజ్‌మెంట్స్ , డీన్స్, ప్రిన్సిపల్స్‌తో సచివాలయం వేదికగా ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్షా సమావేశం నిర్వహించారు. మెడికల్ ఎడ్యుకేషన్ నాణ్యత ప్రమాణాలు, ఎన్ఎంసీ నిబంధనలు, ఫాకల్టీ, అటెండెన్స్, ఫీజులు, తదితర అంశాలపై మంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ డాక్టర్లకు ప్రపంచవ్యాప్తంగా మంచి పేరు ఉంది. ప్రపంచంలోని ఎన్నో ప్రఖ్యాత మెడికల్ ఇనిస్టిట్యూట్స్‌ను ఇక్కడ చదువుకున్న డాక్టర్లు లీడ్ చేస్తున్నారు. ఇక్కడి వైద్య విద్య ప్రమాణాల వల్లే అది సాధ్యమైంది. ప్రయివేట్ మెడికల్ కాలేజీల్లో ఘోస్ట్ ఫాకల్టీని పెట్టి నడిపిస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఈ పద్ధతి మంచిది కాదు. ఇలాంటి చర్యలు వల్ల వైద్య విద్య ప్రమాణాలు దిగజారుతాయి. వైద్య విద్యలో నాణ్యత ప్రమాణాలు తగ్గితే ప్రజల ప్రాణాలకే ముప్పు.. ఈ విషయంలో ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుంది. నాణ్యత ప్రమాణాలు పాటించని కాలేజీల విషయంలో కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.

మెడికల్ స్టూడెంట్స్‌కు స్టైఫండ్స్ చెల్లించే విషయంలో కొన్ని కాలేజీలపై వరసగా ఫిర్యాదులు వస్తున్నాయని.. పిల్లలకు ఇచ్చే స్టైఫండ్ విషయంలో రాజీ పడొద్దని సూచించారు. అది వాళ్ల చదువులపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని చెప్పారు. పిల్లలకు కచ్చితంగా స్టైఫండ్ చెల్లించాలని ఆదేశించారు. కాలేజీలకు అనుబంధంగా ఉన్న టీచింగ్ హాస్పిటల్స్‌లో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. అదనపు ఫీజుల కోసం స్టూడెంట్స్‌ను ఇబ్బంది పెట్టినా, అడ్వాన్స్‌గా ఫీజులు కట్టాలని ఒత్తిడి చేసినా ఉపేక్షించేది లేదని అన్నారు. ఎన్ఎంసీ నిబంధనల విషయంలో కాలేజీలు లేవనెత్తిన సమస్యలను, ఎన్ఎంసీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, కాళోజీ హెల్త్ యూనివర్సిటీ వీసీ నందకుమార్ రెడ్డి, డీఎంఈ నరేంద్ర కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మారిన పోలవరం డెడ్‌లైన్.. ఆరు నెలల ముందే పూర్తి..!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పోలవరం డెడ్‌లైన్ మారిపోయింది.. మరో ఆరు నెలల ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం.. గోదావరి పుష్కరాల నేపథ్యంలో 2027 జూన్ నాటికే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని అనుకుంటున్నామని ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. అయితే, 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా ప్రకటించారని అన్నారు. రాజమండ్రిలో మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రం వాల్ నిన్నటికి 202 మీటర్లు పూర్తి అయ్యిందని ప్రకటించారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రం వాల్ పూర్తి చేస్తామని అన్నారు. 990 కోట్ల రూపాయలతో డయాఫ్రం వాల్ నిర్మాణం జరుగుతుందని తెలియజేశారు.

2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా ప్రకటించారు.. కానీ, గోదావరి పుష్కరాల నేపథ్యంలో 2027 జూన్ నాటికే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని అనుకుంటున్నాం అని వెల్లడించారు నిమ్మల రామానాయుడు.. ఇక, డయాఫ్రమ్ వాల్ పై అవగాహన లేకుండా వైసీపీలో ఇరిగేషన్ మంత్రులు మాట్లాడారు.. ముఖ్యమంత్రిగా జగన్ ఏనాడు పోలవరం ప్రాజెక్టుపై ధ్యస పెట్టలేదని విమర్శించారు. 1200 కోట్లతో పోలవరం ఎడమ కాలువ పూర్తి చేస్తున్నాం.. ఈ వేసవిలో కాల్వల మరమ్మతుల కోసం 366 కోట్ల రూపాయలు కేటాయించామని తెలిపారు ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు..

## తెలంగాణ సచివాలయంలో నకిలీ ఉద్యోగుల వ్యవహారం- భద్రతపై సీఎం రేవంత్ సర్కార్ సీరియస్

మొదటి పేజీ తరువాయి

అంతేకాక, ముఖ్యమంత్రి ఎంట్రీ/ఎగ్జిట్ పాయింట్లు మరియు 6వ అంతస్తు వంటి కీలక ప్రాంతాల్లో భద్రతను మరింతగా కట్టుదిట్టం చేయాలని నిర్ణయం తీసుకుంది. సచివాలయానికి సాధారణ ప్రజలు ప్రవేశించే సౌత్‌ఈస్ట్ గేట్ వద్ద భద్రతా తనిఖీలు మరింత కఠినతరం చేయనున్నారు. అంతర్గత ఎంట్రీ పాయింట్ వద్ద కూడా పునఃతనిఖీలు చేపట్టనున్నారు.

ఈ పరిణామాల నేపథ్యంలో స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (%ఎూఖీ%) సచివాలయంలో రెండంచెల భద్రతా వ్యవస్థను అమలు చేస్తోంది. నకిలీ ఉద్యోగుల ప్రవేశం వంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు.

## ప్రధాని మోడీ తోనే రాజ్యాంగానికి ముప్పు.. సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

ప్రధాని మోడీ తోనే రాజ్యాంగానికి ప్రమాదం ముప్పు ఉందని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని ఎంఎంఆర్ గార్డెన్ లో తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం 4వ రాష్ట్ర మహాసభలు ప్రారంభమయ్యాయి. ఈ సభలకు ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ పాల్గొన్నారు. శంషాబాద్ బస్టాండ్ నుండి వందలాదిమంది కార్మికులతో భారీ ర్యాలీలో సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశానికి నరేంద్ర మోడీ ప్రధానిగా అయ్యాక ప్రభుత్వ రంగ సంస్థల్లోని ప్రైవేటు వ్యక్తులకు కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఎన్డీఏ ప్రభుత్వానికి మెజార్టీ ఉందని ఏది చేసిన నడుస్తుందనుకుంటే అది చెల్లదన్నారు.

కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఏడీసీబీఐ లతో తనకు అనుకూలంగా ఉన్నవారిని ఆర్థిక నేరస్థులైన మినహాయించి వారిని కాపాడుకొని ప్రతిపక్ష నాయకులు వ్యతిరేకంగా మాట్లాడే వారిపై దాడులు చేస్తున్నారన్నారు. రాజ్యాంగం లో ఉన్న వ్యవస్థలన్నిటిని దెబ్బతీస్తున్నాడన్నారు. రాబోయే రోజుల్లో రాజ్యాంగాన్ని కూడా స్వయంగా మనం ఎంపిక చేసుకున్న ప్రధాని నరేంద్ర మోడీతోనే ప్రమాదం పొంచి ఉందన్నారు. దేశంలోని బిజెపికి వ్యతిరేకంగా ఉన్న రాష్ట్రాల్లో కొన్ని ప్రభుత్వాలకు నిధులు ఇస్తూ, తమకు వ్యతిరేకంగా ఉన్న ప్రభుత్వాలను మరో రకంగా చూస్తున్నారన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని రాబోయే రోజుల్లో మోడీ హటావో దేశ్ బచావో అనే నినాదంతో ముందుకు వెళ్తామన్నారు.

ఎంతోమంది కార్మికుల పోరాడి తెచ్చుకున్న 44 కార్మిక చట్టాలను ప్రధాని నరేంద్ర మోడీ వచ్చాక నాలుగు కోడ్లుగా చేసి కార్మిక చట్టాలను దొంగలతో కారన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో మోడీ ప్రభుత్వం వచ్చాక పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా మారుస్తూ దేశంలో వివిధ కార్మిక సంక్షేమ కొరకు ఏర్పాటు చేసిన బోర్డులను కూడా ఒకే గొడుగు కిందకి తీసుకురావాలని దీని వల్ల నిర్మాణ కార్మికుల కొరకు దేశవ్యాప్తంగా ఉన్న 36 వేల కోట్లను ఇతర కార్మికుల సంక్షేమంటి మళ్లించేందుకు చేస్తున్న కుట్రలు తిప్పి కొట్టాలని కార్మికుల సంక్షేమ బోర్డులకు కొనసాగిస్తూ స్వతంత్రంగా పనిచేసే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కార్మికులు ఓ చేత జెండా, మరో చేత పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఆహ్వాన కమిటీ అధ్యక్షులు, సభాధ్యక్షులు పానుగంటి పర్వతాలు,ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసుఫ్, ప్రధాన కార్యదర్శి బాలరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్ర చారి,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రామస్వామి, సిపిఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి, నాయకులు నరసింహ, దేవేందర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, శేఖర్ రెడ్డి, మల్లేష్, హరి సింగ్, శ్రీనివాస్, వెంకన్న,నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోదీ పర్యటనతో అమరావతి పనులు ఊపందుకుంటాయి: ఏపీ మంత్రులు

ప్రధాని మోదీ పర్యటనతో అమరావతిలో పనులు మరింత ఊపందుకుంటాయని ఏపీ మంత్రులు తెలిపారు. ఏపీ పర్యటనలో భాగంగా మే 2న సాయంత్రం 3 గంటలకు ఆయన గన్నవరం చేరుకుంటారని చెప్పారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లపై మంత్రులు నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, నారాయణ, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని వచ్చి వెళ్లేవరకు చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించామన్నారు. సభావేదిక వద్దకు చేరుకునేందుకు 7 రహదారులు ఉన్నాయని, అన్ని మార్గాల్లోనూ వేదిక వద్దకు చేరుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అధికారులందరికీ బాధ్యతలు అప్పగించినట్లు పురపాలకశాఖ మంత్రి నారాయణ తెలిపారు. వేదికపై మోదీ గంటపాటు ఉంటారని చెప్పారు.

గత ఐదేళ్లు రాజధాని రైతులను అప్పటి ప్రభుత్వం ఇబ్బందులు పెట్టిందని, అందువల్ల రైతులను కూడా గౌరవించుకోవాలని నాదెండ్ల మనోహర్ అన్నారు. గత ప్రభుత్వం రాజకీయ కక్షతో పోలవరాన్ని, అమరావతిని నిలిపివేసిందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం పనులు పునఃప్రారంభమయ్యాయని, అమరావతి పనులను కూడా తిరిగి ప్రారంభించేందుకు ప్రధాని ఇక్కడికి వస్తున్నారని చెప్పారు. మే 2న రూ.లక్ష కోట్ల అభివృద్ధి పనులను మోదీ ప్రారంభిస్తారని అన్నారు.

## తెలంగాణ తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం.. కానీ ఓ కుటుంబానికి మాత్రమే జాబ్స్ వచ్చాయి!

తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం అని, తెలంగాణ తెచ్చుకున్నాక ఓ కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో నిరుద్యోగులందరికీ పారదర్శకంగా ఉద్యోగాలు ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో పేపర్ లీకేజీలతో సమయం అయిపోయిందని, కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగులకు పారదర్శకంగా ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. ఖమ్మం జిల్లా మధిరలో మెగా జాబ్ మేళా కార్యక్రమం జరిగింది. ఒకేరోజు 5 వేల మందికి ఉపాధి దక్కింది. ఉద్యోగాలు పొందిన వారికి డిప్యూటీ సీఎం భట్టి నియామకపత్రాలు అందజేశారు.

మెగా జాబ్ మేళా కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మాట్లాడుతూ%ొ% 'తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం. తెలంగాణ తెచ్చుకున్నాక ఓ కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. కాంగ్రెస్ ప్రజా పాలనలో నిరుద్యోగులందరికీ పారదర్శకంగా ఉద్యోగాలు ఇస్తున్నాం. బీఆర్ఎస్ హయాంలో పేపర్ లీకేజీలతో సమయం అయిపోయింది. కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగులకు పారదర్శకంగా ఉద్యోగాలు కల్పిస్తున్నాం. గత పది సంవత్సరాల్లో నిరుద్యోగులు, ఉద్యోగులు ఫలితాలు సాధించలేకపోయారు. ప్రజా ప్రభుత్వంలో మూడంచల్లో ఉద్యోగాల కల్పిస్తున్నాం. ఒకటి ప్రభుత్వ ఉద్యోగాలు, రెండు బహుళ జాతి సంస్థలకు వనరులు ఏర్పాటు చేసి రాష్ట్ర యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు, మూడు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు రాజీవ్ యువ వికాసం, జాబ్ మేళాలు. 5,000 మందికి యువతకు ఉపాధి కల్పించేందుకు హైదరాబాదులో మరో నాలెడ్జ్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. మధిర జాబ్ మేళా ద్వారా 5,000 మందికి ఒకేరోజు ఉపాధి లభించింది. రాష్ట్ర వనరులు, రాష్ట్ర భవిష్యత్తుకు, జీడీపీ పెరుగుదలకు, కుటుంబానికి, సమాజానికి పెద్ద ఎత్తున యువత ఉపయోగపడాలి. ప్రతి ఆలోచన మంచిది అయితే మంచి ఫలితాలు సాధిస్తారు. యువత మత్తు పదార్థాలు, సంఘవిద్రోహశక్తులకు దూరంగా ఉండాలి. చివరి దశలో తల్లిదండ్రులు బాధపడకుండా యువత చూసుకోవాలి' అని అన్నారు.

# ఏప్రిల్ 29 న చలో కలెక్టరేట్

## భువనగిరి జిల్లా సిపిఎం పార్టీ ఆఫీసు నుండి కలెక్టరేట్ వరకు పాదయాత్ర - మహాధర్నా




మోత్కూర్ 21ఏప్రిల్(క్రాంతి న్యూస్):జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్యల సాధనకై, ఏప్రిల్ 29న సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా ఆఫీసు నుండి కలెక్టరేట్ వరకు జరిగే పాదయాత్ర – మహాధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి కోరారు. సోమవారం రోజున సిపిఎం పార్టీ మండల, టౌన్ కమిటీల సమావేశం రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి, సీఐటీయూ జిల్లా నాయకులు కూరేళ్ళ నర్సింహా అధ్యక్షతన జరిగింది. ఆ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.పాలకులు మారుతున్నా పాలన తీరు మారడం లేదని, ప్రజాసమస్యల పై సమగ్ర ప్రణాళిక లేక, అనేక సమస్యలు పెండింగ్ ఉంటూ ఏండ్ల తరబడి కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఎన్నికల హామీలు అమలు చేయడంలో బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయడం లేదని, ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తామన్న బీజేపీ నినాదం అభాసుపాలైందని నిరుద్యోగ భృతి, కనీస మద్దతుధర, నిత్యావసర వస్తువుల ధరల తగ్గింపు, దారిద్య నిర్మూలన, లాంటి కేంద్ర బీజేపీ మాటలు నీటిమూటలే అయ్యాయని విమర్శించ్చారు. మండలంలో అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని, మూడు మండలాలకు సాగు తాగు నిరంధించే బునాదిగాని కాల్వ, 30 పడకల ఆసుపత్రి, డిగ్రీ కళాశాల,లాంటి అనేక సమస్యలు పాలకులు మారిన పరిష్కారం కావడం లేదని విమర్శించ్చారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఎం పార్టీ జిల్లాలో సరియైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తుందని , ప్రజా సమస్యల సాధనకై జరిగే మహా ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, టౌన్ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, మెతుకు అంజయ్య, పిట్టల చంద్రయ్య, కందుకూరి నర్సింహా, పానుగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాటిపాములలో జరిగే మంత్రి సభను విజయవంతం చేయండి.



మోత్కూర్ 21ఏప్రిల్(క్రాంతి న్యూస్):మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగొని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామానికి నీటిపారుదల మరియు పౌరసరఫర శాఖ మాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి విచ్చేయనున్న సందర్భంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రేపు సాయంత్రం 4 గంటలకు నిర్వహించిన తాటిపాముల గ్రామానికి దాదాపు 16 కోట్ల రూపాయలతో బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమానికి 60 లక్షలతో నిర్మించిన సిసి రోడ్ల ప్రారంభోత్సవం మరియు 25 లక్షల సిసి రోడ్లు 500 కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇరిగేషన్ మరియు పౌరసరఫర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గానికి విచ్చేస్తున్న సందర్భంగా అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనాలని ఘనస్వాగతం పలకాలని కోరారు.ఈ కార్యక్రమంలో %ూ్రా×ణజ% మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ నర్సింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పెలంపూడి వెంకటేశ్వర్లు చౌదరి,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలిపెద్ది మల్లారెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్ రెడ్డి,పోచం జగన్నాథం,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బయ్యని రాజు,పోలినేని స్వామి రాయుడు,బద్దం నాగార్జున రెడ్డి, ఉయ్యాల అంజయ్య, అన్నెపు నర్సింహా, బుర్ర యాదయ్య,బందెల రవి, బండారు వెంకట్ రెడ్డి,అలకుంట్ల రాజు,ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయండి

## మహిళా ప్రధాన కార్యదర్శి సాంబరాజు జ్యోతి



పరకాల ,21 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పరకాల పట్టణ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి సాంబరాజు జ్యోతి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ నిధులు, నీరు, నియామకాల్లో అనే నినాదలతో 25 ఏళ్ల క్రితం తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించిందన్నారు. తెలంగాణ సాధన కోసం బీఆర్ఆఎస్ పుట్టిందని అన్నారు.పార్టీ ఏర్పాటు నుంచి ప్రత్యేక రాష్ట్ర సాధన దిశగా అడుగులు వేసిందని రాష్ట్ర సాధనే లక్ష్యంగా కేసీఆర్ పోరాడారని గుర్తుచేశారు. పరకాల పట్టణం నుండి సభకు నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# సబ్ కా సాత్ సబ్ కా వికాస్" మోదీ బీజేపీ ప్రభుత్వంతో సాధ్యం. ..

## స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ పార్టీ సత్తా చాటుతుంది ...



మోత్కూర్ 21ఏప్రిల్(క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు పట్టణంలోని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.సబ్ కా సాత్ సబ్ కా వికాస్" మోదీ బీజేపీ ప్రభుత్వంతో సాధ్యమని కరోనా కష్టకాలం నుండి 2029 వరకూ ఉచితంగా రేషన్ బియ్యం పంపిణీ, మరియు ఉపాధి హామీ పథకం, ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన అనేది రహదారుల్లేని గ్రామాలకు అన్ని కాలాల్లోనూ అనుకూలంగా ఉండే రహదారిని నిర్మించే కేంద్ర ప్రభుత్వ పథకం, మహాత్మా గాంధీ ఎన్ ఆర్ ఈ జి ఏ గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ఉపాధి కల్పించడం, గ్రామీణ ప్రాంతాల్లోని మౌలిక సదుపాయా గ్రామాలలో సిసి రోడ్లు మరుగుదొడ్లు మొదలగునవి బీజేపీ ప్రభుత్వ మోదీ గారి హయాంలో భారత్ ను ప్రపంచంలో అభివృద్ధికి ఐకానిక్ తీర్చిదిద్దారని అన్నారు. పార్లమెంట్ లో వక్ఫ్ బోర్డు బిల్లు కు ఆమోదం తెలపడంతో పాటు గతంలో ట్రిపుల్ తలాక్ వంటి ముస్లిం మైనార్టీ సమాజానికి కీడు చేసే చట్టాలను రద్దుపరచడం వలన నిజమైన ముస్లిం మైనార్టీ సామాజిక వర్గానికి ఎంతో మేలు జరుగుతున్నదని , వారి అభివృద్ధికి ఇది ఎంతో తోడ్పాటు అవుతున్నదని అన్నారు. బీజేపీ పార్టీ జెండా ప్రతి ఉరిలో రెపరెపలడాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ పార్టీ సత్తా చాటుతుంది కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని ప్రతి గ్రామం నుంచి పోటీ చేయాలని మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసుధన్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధాన కార్యదర్శి రదరపు మల్లేశం, గుంటి సతీష్, లేలెల్ల బాల నర్సయ్య, నల్ల పోగుల వెంకటేష్, బత్తిని సతీష్, నాయిని ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయండి



మోత్కూర్ 21ఏప్రిల్(క్రాంతి న్యూస్): తుంగతుర్తి మాజీ శాసన సభ్యులు డా.గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం ఈ రోజు పొడిచేడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం గ్రామ శాఖ అధ్యక్షుడు బోయినపల్లి సైదులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి మోత్కూరు మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికులవలె పనిచేసి ఈనెల 27 న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి జరిగే గులాబీ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయుటకు కృషి చేయాలని కోరారు. ప్రతి గ్రామం నుండి బిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో మాజీ రైతు బంధు సమితి మండల అధ్యక్షులు కొండ సోంమల్లు సర్పంచ్ ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య మాజీ ఎంపీటీసీ పానుగుల్ల విష్ణు మూర్తి , అంబటి సైదులు మహేష్ మెట్టు వీరస్వామి నల్ల యాదగిరి మల్లం సైదులు సలిగంజి సుధాకర్ జిట్ట స్వామి మెట్టు జానమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ కూలీలకి యోగ శిక్షణ



మహాముత్తారం, ఏప్రిల్ 21 (క్రాంతి న్యూస్): మహాముత్తారం మండలం పెగడపల్లి గ్రామంలోని ఉపాధిహామీ కూలీలకు యోగ శిక్షణ తరగతులను యోగ శిక్షణ నిపుణులు వావిలాల కిష్టయ్య ఏర్పాటు చేయడం జరిగింది. రెండు రోజుల నుండి శిక్షణ ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగా మాస్టర్ వాదిలాల కిష్టయ్య మాట్లాడుతూ యోగ చేయడం వలన శారీరకంగా శ్రమను, మానసిక ఒత్తిడిని తగ్గించు కోవడానికి అంతేకాక గతంలో పట్టణాలకే పరితమైన గుండె పోటులు నేడు పల్లెప్రాంతాలనికి కూడా వ్యాపించినది ఇది దురదృష్టకరం, కానీ యోగ సాధన ద్వారా గుండె జబ్బులను నయం చేసుకునే విధానంను, మానసిక ఒత్తిడిని తగ్గించు కోవడం కొరకు, శ్రమను మర్చిపోయి హాయిగా నిద్రపోవడం, ప్రశాంత జీవనం గడుపడంకొరకై యోగ ఉపయోగాలు వివరించడం జరిగింది, గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు సైతం యోగ ద్వారా కలిగే ప్రయోజలను పొందడం కొరకై ఈ ఏర్పాటు చేసినట్టుగా యోగ మాస్టర్ కిష్టయ్య గారు వివరించారు. ఈ కారేక్రమంలో ఉపాధిహామీ కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్ సారంగపాణి తదితరులు పాల్గొన్నారు..

# 15 లక్షల రూపాయలతో స్మశాన వాటిక మరమ్మత్తులను ప్రారంభించిన కార్పొరేటర్

కూకట్పల్లి,21 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఫతేనగర్ డివిజన్ పరిధిలో ముదిరాజ్ కులస్తుల స్మశాన వాటికలో ఈరోజు 15 లక్షల రూపాయలతో స్మశాన వాటిక మరమ్మత్తు పనులను స్థానిక ముదిరాజ్ సంఘం ప్రతినిధులతో కలిసి ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ప్రారంభించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత రెండు నెలల కింద ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో స్మశాన వాటికలు అన్నింటిని సందర్శించడం జరిగిందన్నారు అందులో భాగంగా స్మశాన వాటిక చెందిన కులస్తులు గాని సభ్యులతో కలిసి సమస్యను స్వీకరించి నిధులను మంజూరు చేయించమన్నారు ఈ కార్యక్రమంలో కుక్కల రాము ముదిరాజ్ కుక్కల శ్రీను కుక్కల కీర్తి ముదిరాజ్, చిన్న తదితరులు పాల్గొన్నారు.





క్రాంతి
ఆంధ్రప్రదేశ్
epaper.krtvnews.com


# ప్రవీణ్ పగడాల మృతిపై సోనియాగాంధీ ఆరా..

పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మృతి కేసు రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలన మారింది. అయితే ప్రవీణ్ కుమార్ పగడాల మృతిపై కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ ఆరా తీశారు.

ప్రవీణ్ కుమార్ మృతి కేసుకు సంబంధించి మాజీ ఎంపీ హర్షకుమార్ సోనియా గాంధీ ఓ లేఖ రాశారు. ప్రవీణ్ ను దారుణంగా హత్య చేసి చంపారని లేఖలో పేర్కొన్నారు. హర్ష కుమార్ రాసిన లెటర్ కు సోనియాగాంధీ రిప్లై ఇచ్చారు. ప్రవీణ్ మృతిపై ఈ నెల 16న హర్షకుమార్, సోనియాగాంధీకి లేఖ రాశారు. ఈ క్రమంలోనే ఆమె ప్రవీణ్ మృతికి సంబంధించి అంశాన్ని నోట్ చేసుకున్నట్టు ఆమె వెల్లడించారు.

మార్చి 24న ప్రవీన్ కుమార్ పగడాల మృతిచెందిన విషయం తెలిసిందే. ఆయన మృతిచెందని వారం రోజుల లోపే పోలీసులు పలు సీసీ టీడీ ఫుటేజీలు విడుదల చేస్తూ యాక్సిడెంట్ లో మృతిచెంది ఉండొచ్చని తెలిపారు. పోస్టుమార్టం రిపోర్టులో కూడా ప్రవీణ్ కుమార్ పగడాల మద్యం సేవించినట్టు వైద్యులు గుర్తించారని పోలీసులు పేర్కొన్నారు. మద్యం ఎక్కువగా తీసుకోవడం వల్లే ప్రవీణ్ యాక్సిడెంట్ కు గురయ్యి మృతిచెందాడని పోలీసులు తెలిపారు.

అయితే మాజీ ఎంపీ హర్షకుమార్ మాత్రం ఇది ముమ్మాటికీ హత్యేనని పలు సార్లు లేవనత్తారు. ఈ క్రమంలోనే ప్రవీణ్ పగడాల యాక్సిడెంట్ లో మృతిచెందలేదని.. కావాలనే కొందరు హత్య చేయించారని సోనియాగాంధీకి లేఖ రాశారు. ఈ క్రమంలోనే హర్షకుమార్ లేవనెత్తిన అంశాలను సోనియాగాంధీ నోట్ చేసుకున్నట్టు వెల్లడించారు. అయితే ప్రవీణ్ కుమార్ పగడాల మృతిపై సోనియాగాంధీ రియాక్ట్ అవ్వడంపై ఈ కేసులో రీపోస్టుమార్టం లేదా పోలీసులు ఈ కేసును మళ్లీ దర్యాప్తు చేస్తారో చూడాలి మరి.



# సిట్ అదుపులో రాజ్ కేసీరెడ్డి



రాజ్ కేసిరెడ్డిని ఏపీ సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఆయనను సిట్ అదుపులోకి తీసుకుంది. దుబాయ్ నుంచి హైదరాబాద్ కు కేసీరెడ్డి చేరుకున్నారు. ఈ క్రమంలోనే ఆయనను అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

రాజ్ కేసిరెడ్డిని ప్రస్తుతం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి పోలీసులు విజయవాడకు తరలిస్తున్నారు. రేపు విచారణకు హాజరు అవుతానని కేసీరెడ్డి ఇప్పటికి సిట్ కు సమాచారం ఇచ్చారు. అయితే ఏపీ లిక్కర్ స్కాం కేసులో రాజ్ కేసీరెడ్డి కీలక పాత్ర అని ప్రధానంగా ఆరోపిస్తుంది.

ఏపీ లిక్కర్ స్కాం కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ.. గతంలోనే రాజ్ కేసీ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై ఈ రోజు విచారణ చేపట్టిన హైకోర్టు అందుకు అంగీకరించలేదు. తదుపరి విచారణను వారం రోజుల పాటు వాయిదా వేస్తూ తీర్పునిచ్చింది. ఈ క్రమంలోనే రాజ్ కేసీరెడ్డి ఈ రోజు రేపు విచారణకు హాజరు అవుతానని మధ్యాహ్నం సమాచారం కూడా ఇచ్చారు. అంతలోనే కేసి రెడ్డిని ఏపీ సిట్ పోలీస్ అధికారులు శంషాబాద్ ఎయిర్ పోర్టులో అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయనను విజయవాడకు తరలిస్తున్నారు.

# పాటల చుట్టూ రాజకీయం..





**ప్రవస్తి వివాదంలో వైసీపీ వైల్డ్ కార్డ్ ఎంట్రీ**

సింగర్ ప్రవస్తి ఆరాధ్య. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈమె పేరు మారుమోగిపోతోంది. గతంలో మంచి సింగర్ గా ప్రవస్తి ఇంటర్వ్యూలు వైరల్ అయ్యాయి. కానీ ఇప్పుడు పాడుతా తీయగా కార్యక్రమంపై ఆమె చేసిన విమర్శలు మరింత వైరల్ గా మారాయి. ఈ ఎపిసోడ్ లో వైసీపీ వైల్డ్ కార్డ్ ఎంట్రీ అన్నిటికంటై హైలైట్ గా మారింది. అసలింతకీ ప్రవస్తి వివాదం ఏంటి..? ఆ వివాదంతో వైసీపీకి సంబంధం ఏంటి..?

**జడ్జిలపై ఆరోపణలు..**

ప్రవస్తి ఆరాధ్య చిన్నతనం నుంచీ మంచి సింగర్ గా పేరు తెచ్చుకున్నారు. వివిధ టీవీ షోస్ లో ఆమె పాటలు పాడేవారు. తాజాగా ఆమె ఈటీవీలో వస్తున్న పాడుతా తీయగాలో కంటెస్టెంట్ గా ఉన్నారు. టాప్ –12 నుంచి ఆమె ఇటీవలే ఎలిమినేట్ అయ్యారు. ఆ ఎలిమినేషన్ తర్వాత ఆమె సోషల్ మీడియాలో ఓ వీడియో అప్ లోడ్ చేశారు. పాడుతా తీయగా కార్యక్రమం గురించి, ప్రొడక్షన్ టీమ్ గురించి ముగ్గురు జడ్జీలు కీరవాణి, సునీత, చంద్రబోస్ గురించి ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. ఎలిమినేట్ అయిన తర్వాత ఆమె చేసిన ఆరోపణలకు సహజంగానే ఎవరి మద్దతూ లభించలేదు. అదే సమయంలో ఆమె చేసిన ఆరోపణల తీవ్రత మాత్రం కలచివేసేలా ఉంది. అయితే ఈ ఎపిసోడ్ లో వైసీపీ సడన్ ఎంట్రీ మాత్రం ఊహించనిదే.

**టార్గెట్ ఈటీవీ..**

పాడుతా తీయగా కార్యక్రమం ఈటీవీలో ప్రసారం అవుతోంది. ఈ కార్యక్రమంపై ఆరోపణలు చేయడమంటే, ఈటీవీపై కూడా ఆరోపణలు ఎక్కుపెట్టడమే. ఇక్కడే వైసీపీకి ఎంట్రీ సులభమైంది. ఈటీవీ అంటే రామోజీరావు, రామోజీరావు అంటే టీడీపీ మద్దతుదారు.. అనేట్టుగా వైసీపీ టర్న్ తీసుకుంది. ప్రవస్తికి మద్దతిస్తే ఆటోమేటిక్ గా ఈటీవీని టార్గెట్ చేసినట్టే. అందుకే వైసీపీ ఇక్కడ ఎంట్రీ ఇచ్చింది.

**టార్గెట్ కీరవాణి..**

ఇక కీరవాణి విషయంలో కూడా ఇటీవల వైసీపీ రగిలిపోతూ ఉంది. ఆమధ్య రామోజీరావు సంస్మరణ సభలో కీరవాణి సంచలన వ్యాఖ్యలు చేశారు. రామోజీరావు ఏపీలో వైసీపీ ప్రభుత్వం పతనాన్ని కోరుకున్నారని, అది సాధ్యమైనా, ఆయన దాన్ని చూడలేకపోయారని అన్నారు. దీంతో ఆయన ఏవైపో క్లియర్ గా తేలిపోయింది. అప్పటినుంచి కీరవాణి వైసీపీకి శత్రువుగా మారిపోయారు. సహజంగా ఆయనపై విమర్శలు రావడంతో సాక్షి వాటికి ప్రయారిటీ పెంచింది. వైసీపీ సోషల్ మీడియాలో కూడా ప్రవస్తికి సపోర్ట్ పెరిగింది.

**ప్రవస్తికి ఇండస్ట్రీనుంచి మద్దతు ఉందా..?**

ప్రవస్తి ఆరాధ్య విమర్శలను ఎలా రిసీవ్ చేసుకోవాలి..? జడ్జిల కామెంట్లను ఆమె మరీ పర్సనల్ గా తీసుకున్నారా..? తన ఎలిమినేషన్ ని తట్టుకోలేక విమర్శలు మొదలు పెట్టారా..? ప్రొడక్షన్ టీమ్.. బాడీషేమింగ్ కామెంట్స్ చేసినప్పుడే ఆమె ఆ షో నుంచి బయటకు ఎందుకు వచ్చేయలేదు. కనీసం జడ్జిలకు అయినా, లేదా కుటుంబ సభ్యులకైనా ఆ విషయం చెప్పారా..? ఇప్పుడు ఎలిమినేషన్ పూర్తయ్యాక ఆమె ఎందుకు ఆరోపణలు చేస్తున్నారు..? ఇలాంటి ప్రశ్నలకు సమాధాం రావాల్సి ఉంది. ప్రస్తుతానికి మిగతా కంటెస్టెంట్ లు కానీ, ఇతర గాయకులు కానీ, సినీ ఇండస్ట్రీ ప్రముఖులు కానీ ఎవరూ దీనిపై స్పందించలేదు. అంతమాత్రాన ప్రవస్తి ఆరోపణలను పూర్తిగా కొట్టివేయలేం. ఒక మహిళగా ఆమె హక్కుల్ని ఎవరూ కాదనలేరు. ఆమె ఆరోపణలు నిజమైతే.. ఈటీవీకి అది మాయని మచ్చ అనుకోవాల్సిందే. అయితే అనుకోకుండా వైసీపీ ఎంట్రీ ఇక్కడ అనుమానాస్పదంగా ఉంది. కేవలం ఈటీవీ, కీరవాణిని టార్గెట్ చేయడానికే దీనికి రాజకీయ రంగు పులిమారని తెలుస్తోంది. ఇక్కడ ప్రవస్తి కూడా ఈ వివాదాన్ని రాజకీయం చేయకుండా.. తనకు జరిగిన అన్యాయంపై సూటిగా పోరాటం చేస్తే ఫలితం ఉంటుంది.

# శ్రీవారి మెట్టు మార్గంలో ప్రమాదం..



తిరుపతి శ్రీవారి మెట్టు మార్గంలో ఘోర రొడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అయితే 13 మంది భక్తులను తీసుకెళుతూ ఒక ఆటో ఓవర్ టేక్ చేయబోయి అక్కడ ఎదురుగా వస్తున్న జీపును ఢీకొంది. అయితే ఇందులో 13 మంది భక్తులు ఉండగా.. అందులో బెంగుళూరుకు సంబంధించిన ఒక భక్తుడికి తీవ్రగాయాలయ్యాయి. శ్రీవారి నడక మార్గంలో ఇప్పటికే తిరుమలకు భక్తులు పెద్ద సంఖ్యలో వెళుతున్నారు. టైం స్లాట్ టోకెన్లను ఇస్తామంటు భక్తులను చాలా మంది ఆటో వాళ్లు దోచేస్తున్న పరిస్థితి కనిపిస్తుంది.

ముఖ్యంగా శ్రీవారి నడక మార్గంలో భక్తులకు 5000 వరకు తెల్లవారు జామున టైం స్లాట్ టోకెన్లు ఇస్తారు. దీంతో పెద్ద సంఖ్యలో అక్కడ టోకెన్ల కోసం నడిచి వెళ్లడానికి ప్రయత్నిస్తుంటారు. దీన్ని ఆసరగా క్యాష్ చేసుకుంటున్న ఆటో డ్రైవర్లు అక్కడ ఉన్న టీటీడి సిబ్బందితో ఒక ఒప్పందం కుదుర్చుకుంటారు. ముఖ్యంగా ఆర్టీసి ప్రయాణికులను నేరుగా అక్కడికి తీసికెళ్లి టైం స్లాట్ టొకెన్ల క్యూలైన్లకు వదులుతారు. నడుచుకుంటు వెళ్లె భక్తుల, ఇతర భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారు. ప్రతి శుక్ర, శని, ఆదివారాల్లో ఈ పరిస్థితి తలెత్తుతుంది.

తాజాగా వేసవి సెలవులు కావడంతో ఈ పరిస్థితిని క్యాష్ చేసుకోవడానికి ఆటో డ్రైవర్లె చూస్తున్నారు. ముఖ్యంగా తిరుపతి ఆర్టీసి బస్టాండ్ నుంచి అదే విధంగా రైల్వే స్టేషన్ నుంచి

ఒక్కో ప్రయాణికుడని శ్రీవారి మెట్టు వద్దకు తీసుకెళ్లడానికి రూ. 1000 వరకు వసులు చేస్తున్నారు. అయితే 13 మంది భక్తులను ఆటోలో ఎక్కించుకున్నాడు అంటే ఆ ఆటో పరిస్థితి ఎంటో మనం ఊహించుకోవచ్చు. అయితే 1000 రూ వసులు చేసి 800 అతను ఉంచుకొని.. మిగత 200 అక్కడ ఉన్న సెక్యూరిటి సిబ్బందికి అదే విధంగా శ్రీనివాస మంగపురంలో ఉన్న సెక్యూరిటి సిబ్బందికి ఇస్తారు.

ఇలాంటి పరిస్థితుల్లో టీటీడి ఉన్నతాధికారులతో పాటు స్థానికంగా ఉన్న చంద్రగిరి పోలీసులు దృష్టి సారిస్తే తప్ప పూర్తి స్థాయిలో బయటపడే అవకాశం లేదు. ముఖ్యంగా ఆటో డ్రైవర్లు, జీపు డ్రైవర్లు చేసే దందాకు ప్రైవేటు వ్యక్తిగత వాహానాలతోనూ, సుదూర ప్రాంతాల నుంచి భక్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. 5000 టోకెన్లు అరగంటో అయిపోతున్నాయి అంటే ఇక్కడ బ్లాక్ మార్కెటింగ్ పెద్ద ఎత్తున జరుగుతున్నట్లు భక్తుల ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో టీటీడి చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. అదే విధంగా భక్తుల య్నెక్క ప్రైవేటు వాహనాలను అనుమతించకుండా కేవలం ఆటోలను, జీపులను మాత్రమే లోపలికి అనుమతిస్తున్న పరిస్తితిలు.. వివిధ కారణాలు చేప్పి ప్రైవేటు వాహానాలను, సొంత వాహానాలను అనుమతించకుండ చర్యలు తీసుకుంటున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు

# 23న రైతు వేదికలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు




మొగుళ్లపల్లి, 21 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారముగా తేది:23.04.2025 రోజున, ఉదయం 10.00 గంటల భూ-భారతి కొత్త ROR చట్టం-2025 పై మొగుళ్ళపల్లి మండలంలో గల రైతువేధిక భవనంలో రైతులకు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది, కావున మండలంలోని రైతులు అధిక సంఖ్యలోపాల్గొనాలని కోరుతూ, రైతు వేదిక, మొగుళ్ళపల్లీ లో జరుగు అవగాహన సదస్సునకు రైతులు సకాలంలో హాజరు కావలసినదిగా మొగుళ్ళపల్లీ మండలం తహశీల్దార్ తెలిపారు.

# ప్రయాణాలు సరే.. జాగ్రత్తలు తప్పనిసరి

## పెద్దమందడి ఎస్ఐ శివకుమార్



వనపర్తి ప్రతినిధి 21ఏప్రిల్, (క్రాంతి న్యూస్) వేసవి సెలవుల్లో ప్రయాణాలు చేస్తున్నవారు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని పెద్దమందడి ఎస్ఐ శివకుమార్ సూచించారు. సాధ్యమైనంత వరకు మీ ప్రయాణ వివరాలు ఎక్కువ మందికి తెలియకుండా ఉంచాలన్నారు. అందమైన ప్రదేశాల్లో ఫోటోలు దిగి సామాజిక మధ్యమాల్లో పోస్ట్ చేయవద్దన్నారు. దాని ద్వారా దొంగలకు సమాచారం తెలిసి మీ ఇంటిని టార్గెట్ చేయవచ్చుని అని తెలిపారు. సాధ్యమైనంతవరకు సీసీ కెమెరాలు అమర్చుకోవడం మంచిదని సూచించారు.

# కార్మికుల హక్కులు కాలరాస్తే పతనమే

**భవన నిర్మాణ రంగంలో కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. శంషాబాద్ లోని 4వ రాష్ట్ర మహాసభల్లో జాతీయ కార్యదర్శి కె నారాయణ సభ అధ్యక్షులు పానుగంటి పర్వతాలు**




కార్మికుల హక్కులు కాలరాస్తే పతనమే, సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిది లో సోమవారం భవన నిర్మాణ కార్మిక సంఘం 4 వ మహాసభల సందర్భంగా శంషాబాద్ లోని ఎంఎం గార్డెన్ లో ఏర్పాటు చేసే రెండు రోజుల మహాసభలకి మొదటి రోజు కామ్రేడ్లు ఎలైట్ హెూటల్ నుంచి ఏఐటిసి జెండాలతో భారీగా ర్యాలీ నిర్వహించి నినాదాలు చేస్తూ ఎంఎంఆర్ గార్డెన్లో జరిగే సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన భవాని నిర్మాణ సంఘం మహాసభలు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జాతీయ నాయకులు నారాయణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం లో ఎన్నో సమస్యలు ఉన్నాయని కార్మికులకు సరియైన వసతులు లేక కార్మికుల సమస్యలను పట్టించుకోకపోకపోవడం తో కార్మికుల యొక్క సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయిని వారన్నారు. అడ్డా కూలీలుగా పనిచేస్తున్న కార్మికుల జీవితాలు మరీ దుర్భరంగా మారాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం నిధులు కేటాయించాల్సి ఉన్న ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని ఆయన అన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు తదితరులు కార్మికుల సమస్యలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆందోజి రవీంద్ర చారి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం నరసింహ ఏఐటిసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి, గన్నవరపు రమేష్ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ప్రవీణ్ కుమార్ గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అల్లా దేవేందర్ రెడ్డి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, లక్ష్మీనారాయణ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి, కే రామస్వామి ఏఐటిసి జిల్లా అధ్యక్షులు, మామిడి శేఖర్ రెడ్డి ఏఐటీసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, ఏ టి సి జిల్లా కార్యదర్శి ఎస్ మల్లేష్, హరి సింగ్ నాయక్ ఎం శ్రీను నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకన్న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె నర్సిరెడ్డి, జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్, నర్రగిరి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.







# తహసీల్దార్ ను సన్మానించిన పోతరవేని క్రాంతి



మంథని, ఏప్రిల్ 21(క్రాంతి న్యూస్): మంథని తహసీల్దార్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన గిరివేన కుమారస్వామి ని బీజేపీ పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి కుమార్, బీజేపీ నాయకుడు నారమల్ల కృష్ణా లు మర్యాద పూర్వకంగా తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం కలిశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ను శాలువా తో ఘనంగా సన్మానించారు.

# బన్సాల్ ఇన్స్టిట్యూట్ పేరుతో మరో నకిలీ విద్య సంస్థ

■ వెలుగులోకి వస్తున్న రోజుకో నకిలీ విద్య సంస్థ లు ■ గుడ్డిగా అడ్మిషన్ చేయకండి ■ బన్సల్ కళాశాలకీ అనుమతి లేదు ■ డి ఐ ఈ ఓ మౌనం ■ గురువుల వేతనాలు ఎగవేత ■ మంచిర్యాల బ్రాంచ్ మూసివేత ■ గురువులకి ఇవ్వని వేతనాలు ■ వేతనాలు అడిగితే బూతులు ■ దిక్కున చోట చెప్పుకోండి ■ నేను ఎవరికీ భయపడ

కరీంనగర్ ,21 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఉద్యమాల గడ్డ కరీంనగర్, విద్యాసంస్థల వ్యాపార అడ్డాగా మారిపోయింది, గత నెల రోజులుగా కార్పొరేట్ పేరు చెప్పుకొని, అడ్మిషన్స్ చేస్తున్న విషయాన్ని, పత్రిక ద్వారా తెలియజేశామని, ఇప్పుడు కొత్తగా బన్సాల్ కోచింగ్ అని రేకుర్తిలో, ప్రత్యక్ష మైందని , ఉట్నూరుకు చెందిన శివకుమార్, మొదట బన్సాల్ ఇన్స్టిట్యూట్ ని మంచిర్యాలలో స్థాపించారు., 20 మంది ఉద్యోగులను కూడా నియమించుకున్నారు. ఎలాంటి అనుమతులు లేని ఈ సంస్థపై విద్యార్థి సంఘాల నాయకులు నిలదీయడంతో మంచిర్యాలలో మూసివేసి, కరీంనగర్ రేకుర్తిలో బన్సాల్ ఇన్స్టిట్యూట్ అని స్థాపించారు. పేరుకే కోచింగ్, కళాశాల అడ్మిషన్స్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. విద్యాధికారి నుండి అనుమతులు తీసుకోకుండా నడిపించే ప్రయత్నం చేస్తున్నారు. మంచిర్యాల్ లో 20 మంది గురువులకి వేతనాలు ఇవ్వకుండా, భవనానికి అద్దె కూడా కట్టసుకుండా, పారిపోయి వచ్చి, ఇప్పుడు కరీంనగర్లో కొత్త నాటకం మొదలుపెట్టారు. మంచిర్యాలలోని గురువులు తమకు వేతనాలు రావాలని, కరీంనగర్ బన్సాల్ కి వస్తే, మహిళలు అని కూడా చూడకుండా, మెడ పట్టి గెంటేసాడని , దిక్కున చోట చెప్పుకోండి ఎవరు ఏమి చేయలేరని, మొండిగా ప్రవర్తిస్తున్న బన్సాల్ డైరెక్టర్, బకాయి వేతనాలు అందరికీ ఇవ్వాలని, విజయ్ కుమార్ నారమళ్ళ గురుదక్షిణ అధ్యక్షులు డిమాండ్ చేశారు

# చలో వరంగల్.. లక్షలాదిగా తరలివెళదాం..

**బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం**

**రాజేంద్రనగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇన్చార్జి పటోళ్ల కార్తీక్ రెడ్డి**

**శంషాబాద్ మండల టిఆర్ఎస్ అధ్యక్షులు మాచర్ల మోహన్ రావు**

**బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మంచాల మోహన్ రావు**

**పిఎసిఎస్ చైర్మన్ బూర్కుంట సతీష్**




క్రాంతి న్యూస్, రాజేంద్రనగర్, ఏప్రిల్ 21. చలో వరంగల్. లక్షలాదిగా తరలివెళదాం, బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం అని రాజేంద్రనగర్ టిఆర్ఎస్ ఇన్చార్జి పట్టొళ్ల కార్తిక రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలోని హుడా కాలిలో సోమవారం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పట్టొళ్ల కార్తిక రెడ్డి మాట్లాడుతూ ఈనెల ఏప్రిల్ 27వ తారీకు వరంగల్లో జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు వేలాదిగా తరలి వెళ్లి సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ 25 సంవత్సరాల రజతోత్సవము సందర్భముగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనే బెస్ట్ అని

దశాబ్దంలో మారిన తెలంగాణలోని గ్రామాల రూపురేఖలు అని కొనియాడుతూ వాటి గురించి వివరంగా తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు టిఆర్ఎస్ వైపు ఉన్నారని అన్నారు. పదేండ్లపాటు పరుగులు పెట్టిన రాష్ట్ర ఆర్థిక రంగం ఇప్పుడు అగమ్య గొచరంగా మారిందన్నారు. జీఎస్డీపీ, తలసరి, జీఎస్టీ వసూళ్లలో గణనీయ వృద్ధి సాధించిన రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాలనలో ఆర్థికం ఆగమాగంఅయ్యాయిందని తెలిపారు. 16 నెలల కాలంలో ప్రజల కొనుగోలు శక్తితగ్గిందన్నారు. ఇందుకు రవాణా శాఖ ఆదాయం పడిపోవడమే నిదర్శనం కాదా అన్నారు. ఉమ్మడి పాలనలో దగాపడిన తెలంగాణ.. పదేండ్ల కేసీఆర్ హయాంలో ధనిక రాష్ట్రంగా విరాజిల్లిందని. ఆర్థిక, సామాజిక, సంక్షేమ రంగాల్లో కొత్త శిఖరాలను అధిరోహించిన రాష్ట్రం నేడు అగాధం లో పడిందన్నారు. అయితే, ఏదో శాపం తగిలినట్టు కేవలం 16 నెలల్లోనే మారిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో సంక్షేమంతో పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులూ తలకిందులయ్యాయి అయ్యాయిని రాష్ట్ర ప్రజలందరు గమనిస్తున్నారని అన్నారు.జీఎస్డీపీ, తలసరి ఆదాయంలో జీఎస్టీ వసూళ్లలో దేశానికే తలమానికంగా నిలిచిన ఒకప్పటి తెలంగాణ ఇప్పుడు వెలవెలబోతున్నది. చేతిలో పైసల్లేక ప్రజల కొనుగోలు శక్తి అధఃపాతాళానికి పడిపోయిందన్నారు.మొత్తంగా రాష్ట్ర ఆర్థికరంగం అతలాకుతలమయ్యింది. అందుకే, తెలంగాణలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంతో పోల్చితే గత కేసీఆర్ పాలనే బాగున్నదని అన్నారు. ప్రజలు ముమ్మాటికి కేసీఆర్ పాలనే కోరుకుంటన్నారని అన్నారు. 15 నెలల పాలన లోనే రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడి పోయిందన్నారు. ప్రజలందరు ఏకమై మరలా టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల మాజీ ఎంపీపీ దుద్యాల జయమ్మ శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# మీ పిల్లల్లో ఈ లక్షణాలు కనిపిస్తే ఈ జబ్బు ఉందేమో చెక్ చేయించండి..!

హెల్త్ న్యూస్ ,21 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజలు ప్రతి ఒక్కరు ఏదో ఒక అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. ఎంత వ్యాయామం చేసినా ఆరోగ్యకరమైన జీవన విధానం పాటిస్తూ ఆరోగ్యకరమైన ఆహారాలను తింటున్నా రోగాలు అనేవి వస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే మనకు కొత్త కొత్త జబ్బులు వ్యాప్తి చెందుతున్నాయి. జనాభా పెరిగిపోతుండడం, కాలుష్యం, ఇతర కారణాల వల్ల ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారు. అయితే పిల్లలకు రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. కనుక వారికే అధికంగా అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. ముఖ్యంగా ప్రస్తుతం చాలా మంది పిల్లలు ఏడిహెచ్డి అనే వ్యాధి బారిన పడుతున్నారని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. ఇంతకీ అసలు ఏడిహెచ్డి అంటే ఏమిటి..? దీని బారిన పడితే పిల్లల్లో ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి..? దీనికి చికిత్స ఏమిటి..? అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.



కారణాలు ఇవే..

ADHD అంటే Attention deficit hyperactivity disorder. ఈ సమస్య పిల్లల్లోనే ఎక్కువగా వస్తుంటుంది. కానీ ప్రస్తుతం కొందరు పెద్దల్లోనూ ఈ సమస్య వస్తున్నట్లు పరిశోధకులు గుర్తించారు. దీంతో సైంటిస్టులు దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేస్తున్నారు. ఏడిహెచ్డి అనేది ఒక మానసిక వ్యాధి. తీవ్రమైన నిరాశ, డిప్రెషన్‌లో ఉన్నవారికి ఇది వస్తుంది. పిల్లలకు కొందరికి పుట్టుకతోనే వస్తుంది. గర్భంతో ఉన్నప్పుడు తల్లి సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే పిల్లలకు ఏడిహెచ్డి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. తల్లి పొగ తాగడం లేదా మద్యం సేవించడం, డ్రగ్స్ తీసుకోవడం లాంటివి చేసినా.. లేదా జన్యు సంబంధ కారణాల వల్ల కూడా పిల్లల్లో ఏడిహెచ్డి వస్తుంది. పెద్దల్లో అయితే తీవ్రమైన ఒత్తిడి, డిప్రెషన్‌ను తగ్గించుకోకపోతే ఈ వ్యాధి వస్తుంది.

లక్షణాలు ఎలా ఉంటాయంటే..

ఏడిహెచ్డి ఉన్నవారిలో పలు లక్షణాలు కనిపిస్తుంటాయి. ఎక్కువ సేపు కూర్చోలేరు. నిలబడలేరు. స్థిమితంగా ఉండలేరు. ఎల్లప్పుడూ పరధ్యానంలో ఉంటారు. ఏదో కోల్పోయినట్లు కనిపిస్తారు. కొన్ని సెకన్లలోనే ప్రవర్తన మారుతుంది. ఏ పని చేయలేకపోతుంటారు. ఏకాగ్రత అనేది ఉండదు. ఎదుటి వారు చెప్పేది సరిగ్గా అర్థం చేసుకోలేకపోతుంటారు. కొందరు ప్రతి విషయంలోనూ కంగారు పడతారు. గందరగోళంగా కూడా అనిపిస్తుంది. ఈ వ్యాధిలోనే మూడు రకాలు ఉంటాయి. ఒకటి హైపర్ యాక్టివ్ కాగా రెండోది ఇంపల్సివిటీ, మూడోది కేర్ లెస్ నెస్. ఈ వ్యాధి ఉన్నవారు ప్రతి విషయానికి అతిగా స్పందిస్తారు, ఎక్కువగా రియాక్ట్ అవుతుంటారు, ఆవేశ పడుతుంటారు, తొందరపాటుకు గురవుతుంటారు. దేన్నీ పట్టించుకోరు.

చికిత్స అవసరం..

ఏడిహెచ్డి ఉన్నవారికి మానసిక వైద్యులు కౌన్సిలింగ్ ఇస్తారు. అలాగే కొందరికి మెడిసిన్స్ కూడా వాడుతారు. ఈ రెండు చికిత్సా విధానాలు ప్రస్తుతం ఏడిహెచ్డి కి అందుబాటులో ఉన్నాయి. చిన్నారులకు అయితే కౌన్సిలింగ్ అవసరం లేదు. మెడిసిన్ వాడితే చాలు. కొందరికి మెడిసిన్ కూడా వాడాల్సి వస్తుంది. పెద్దలకు అయితే కచ్చితంగా మెడిసిన్‌తోపాటు కౌన్సిలింగ్ కూడా ఇవ్వాల్సి ఉంటుంది. ఏడిహెచ్డి వ్యాధిని తగ్గించేందుకు సమయం పడుతుంది. కనుక కుటుంబ సభ్యులు ఈ వ్యాధితో బాధపడుతున్న వారి పట్ల సంయమనంతో ఉండాలి. వారు ఎక్కువగా ఒత్తిడికి గురి కాకుండా, బాధ పడకుండా చూసుకోవాలి. ఎల్లప్పుడూ సంతోషంగా ఉండేలా చూడాలి. దీంతో ఈ వ్యాధి నుంచి సులభంగా బయట పడతారు.

# నెయ్యి ఆరోగ్య ప్రయోజనాలు

హెల్త్ న్యూస్ ,21 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): దేశవాళీ ఆవు పాల నుండి స్థానిక పద్ధతిలో మట్టి కుండలో తయారుచేసిన అత్యుత్తమ నాణ్యత గల నెయ్యి తీసుకోవడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అవేమిటో తెలుసుకుందాము.



ఈ నెయ్యి తినడం వల్ల జుట్టు పొడవుగా, ఒత్తుగా మారుతుంది . ఈ నెయ్యిని తీసుకోవడం వల్ల ముఖం చర్మం మెరిసిపోతుంది.ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

కళ్ల ఆరోగ్యాన్ని కాపాడటంలో ఈ నెయ్యి కీలకంగా వుంటుంది. ఇది శరీరానికి అవసరమైన అన్ని పోషకాలను అందిస్తుంది.

ఈ నెయ్యిని మితంగా తీసుకుంటే గుండెకు మంచిదని భావిస్తారు.ఈ ఆవు నెయ్యిని తినడం వల్ల కాలేయం ఆరోగ్యంగా, బలంగా తయారవుతుంది.మానసిక సమస్యలతో సతమతమయ్యేవారు దేశవాళీ నెయ్యిని తింటే మేలు జరుగుతుంది

# మండే ఎండల్లో మిమ్మల్ని కూల్ చేసే కీరా దోసతో ఆరోగ్య అద్భుతాలు!

హెల్త్ న్యూస్ ,21 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):కీరా దోసకాయ.. వేసవిలో కీరా దోసకాయ తింటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఈ వేసవి కాలంలో నీళ్ళు ఎన్ని తాగిన వెంటనే దాహం వేస్తుంది. కీరా దోసకాయలో వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉండటం వలన ఈ కీరా దోసకాయలు శరీరాన్ని డీ హైడ్రేట్ కాకుండా కాపాడుతాయి.



కీరాదోసతో ఆరోగ్య ప్రయోజనాలు

ముఖ్యంగా ఈ వేసవి కాలంలో కీరా దోసకాయ పంట బాగా వస్తుంది. సామాన్యులకు సైతం అందుబాటులో ఉండే కీరా దోసకాయ తినడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. కీరా దోసకాయ తినడం వలన జీరక్రియ మెరుగుపడుతుంది. మలబద్ధక సమస్యను అరికడుతుంది. అధిక బరువును నియంత్రిస్తుంది. కీరా దోసకాయను ఆహారంలో భాగంలో చేర్చుకోవడం వలన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. కంటి చూపు మెరుగుపడుతుంది.

ఈ ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టే కీరా దోస

కీరా దోసలో ఫైబర్ ఎక్కువగా ఉండటంతో కడుపులో ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గిస్తుంది. కీరా దోసకాయలో ఉండే విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచుతుంది.కీరా దోసకాయలలో ఉండే విటమిన్ కే వలన ఎముకల సంబంధిత వ్యాధులు రాకుండా ఉంటాయి. మరియు ఎముకలు బలంగా తయారవుతాయి.చర్మ సంబంధిత వ్యాధులు రాకుండా కీరా దోస నివారిస్తుంది. చర్మం ముడతలు రాకుండా సహాయ పడుతుంది. చర్మం పొడిబారకుండా కాంతివంతంగా ఉంటుంది..

కీరాదోసతో షుగర్ కంట్రోల్

డయాబెటిస్ వ్యాధితో బాధ పడేవారికి కీరా దోసకాయ తినడం వలన మంచి ప్రయోజనం కలుగుతుంది. ఉదయం,మధ్యాహ్నం సమయాల్లో ఆహారంలో కీర దోస కాయను చేర్చుకుంటే మీ షుగర్ కంట్రోల్ అవుతుంది. కీరా దోసకాయలో చాలా పోషకాలు ఉండటం వలన మన ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తుంది. కీరా దోసకాయలను తినటం వలన రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఇది గుండె సంబంధిత వ్యాధులు రాకుండా చేస్తుంది.

మానసిక ఒత్తిడికి చెక్

మన శరీరంలో ఉన్న టాక్సిన్స్ ను బయటకు పంపి శరీరాన్ని రిపేర్ చేస్తుంది. ఎండాకాలంలో కీరా దోసకాయ శరీరంలో వేడిని తగ్గించి శరీరాన్ని చల్లబరుస్తుంది. కీరా దోస మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. కీరా దోసలో క్యాన్సర్ ను నిరోధించే గుణాలున్నాయి.కీరా దోస హై బీపీని తగ్గించటానికి, తలనొప్పి వంటి నొప్పుల నుండి ఉపశమనానికి ఎంతగానో దోహదం చేస్తుంది.

# చెరుకు రసం ఆరోగ్య ప్రయోజనాలు

హెల్త్ న్యూస్ ,21 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): చెరకు రసం. ఇది సహజ పానీయం. ఇందులో సహజ చక్కెరలు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. శరీరానికి తక్షణ శక్తిని ఇవ్వడమే కాకుండా హైడ్రేషన్‌కు మంచి వనరు. ఇది ఆరోగ్యకరమైనదిగా పరిగణించబడుతున్నప్పటికీ ఇందులో చక్కెర కూడా ఎక్కువగా ఉంటుంది. కనుక మధుమేహం ఉన్నవారు దూరంగా వుండటం మంచిది. చెరకురసంతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము.

చెరకు రసంలో ఉండే గ్లూకోజ్‌ను శరీరం వేగంగా గ్రహించి వెంటనే ఉపయోగించుకుటుంది. కనుక తక్షణ ఉత్తేజాన్నిస్తుంది.

చెరకు రసంలో విటమిన్స్, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్స్ అధికంగా ఉంటాయి.



కామెర్లు, దంత సమస్యలు, మూత్ర సంబంధిత బాధితులకు చెరకు రసం చక్కని ఔషధంగా పనిచేస్తుంది.

కిడ్నీలో రాళ్లు కరగడానికి, రాళ్లు విచ్ఛిన్నమై మూత్రంలో వెళ్లిపోవడానికి చెరకు రసం వినియోగం దోహదం చేస్తుంది.

చెరకు రసంలో రోగనిరోధక శక్తిని పెంచే విటమిన్ సి, మెగ్నీషియం, ఇనుము, పొటాషియం, పాస్ఫరస్‌లు సమృద్ధిగా ఉంటాయి.


ఆల్కలైన్ స్వభావం కలిగిన చెరకురసం ప్రోస్టేట్, కోలన్, ఊపిరితిత్తుల, రొమ్ము క్యాన్సర్, క్యాన్సర్ కారకాలను నిరోధిస్తుంది.

వేసవి కాలంలో చెరకు రసం తాగడం వల్ల శరీరపు వేడిని తగ్గించి శరీరాన్ని చల్ల బరుస్తుంది.

క్యాలరీలు తక్కువ.. పోషకాలు ఎక్కువ గనుక ఊబకాయులూ తీసుకోవచ్చు.

ఆకట్టుకునే రుచితో పాటు, అందుబాటు ధరలో ఉంటుంది గనుక అందరూ వాడొచ్చు.

చెరకు రసంలో నిమ్మ, అల్లం రసంగానీ, కొబ్బరి నీరుగానీ కలుపుకొని తాగితే మరింత మంచి ఫలితాలు కనిపిస్తాయి.



# క్రీడలు





## ఆ ఇద్దరిని కామెంట్రీ పానెల్ నుండి పీకేయండి!

## బీసీసీఐకి లేఖ రాసిన క్యాబ్

స్పోర్ట్స్ న్యూస్ ,21 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): ఈడెన్ గార్డెన్స్ వేదికపై క్రికెట్ వ్యాఖ్యాతలు హర్ష భోగ్లే, సైమన్ డౌల్ కామెంట్రీ చెయ్యడానికి అనుమతించవద్దని బీసీసీఐ కోరినట్లు తాజా నివేదికలు తెలియజేశాయి.



ఈ నిర్ణయం క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ (క్యాబ్ ) నుండి వచ్చిన అభ్యర్థన తర్వాత తీసుకోవలసి వచ్చింది. ఈ అభ్యర్థన, ఈడెన్ గార్డెన్స్ వద్ద జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్‌లపై ఈ ఇద్దరు ప్రముఖ వ్యాఖ్యాతలపై నిషేధం విధించాలని కోరుతూ బీసీసీఐకి పంపబడిన లేఖలో పేర్కొనబడింది.

ఇది అత్యంత ఆసక్తికరమైన పరిణామం, ఎందుకంటే హర్ష భోగ్లే, సైమన్ డౌల్ ఇటీవల క్రికెట్ ఫ్రాంచైజీ, కోల్‌కతా నైట్ రైడర్స్ క్యూరేటర్‌తో సంబంధించి విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ఈ విమర్శల కారణంగా క్యాబ్ వారు ఈ క్రెడిట్ గల వ్యాఖ్యాతలు వేదికపై వ్యాఖ్యానించకుండా చేయాలని బీసీసీఐకు అనుమతి కోరారు. కేకేఆర్ డిమాండ్ల ప్రకారం, పిచ్‌ను సిద్ధం చేయడంలో హోం క్యూరేటర్ మద్దతు లేకపోవడం ఈ ప్రశ్నకు కారణమైంది.

సైమన్ డౌల్ ఈ విషయంపై స్పందిస్తూ, క్యూరేటర్ జట్టుకు మద్దతు ఇవ్వకుండా పిచ్‌ను సిద్ధం చేస్తుంటే, ఫ్రాంచైజీని వేరే గ్రౌండ్‌కు తరలించాల్సిన అవసరం ఉందని అన్నారు. “ఆయన (క్యూరేటర్) స్వదేశీ జట్టుకు ఏమి కావాలో పట్టించుకోకపోతే, వారి వేతనాన్ని చెల్లించే వారు తమకు కావాల్సిన పిచ్‌ను పొందాలి,” అని డౌల్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇదే విధంగా, హర్ష భోగ్లే కూడా క్యూరేటర్ పిచ్ సిద్ధం చేస్తూ, ఫ్రాంచైజీ అవసరాలకు అనుగుణంగా కాకుండా తన వ్యక్తిగత అభిప్రాయాలను వ్యక్తం చేస్తే, అది సరైనదిగా లేని పరిస్థితిని వ్యాఖ్యానించారు.

ఈ సందర్భంగా క్యాబ్ క్యూరేటర్ ముఖర్జీ తన పని నిజంగా సరైనదని, ఏ ఫ్రాంచైజీకి కూడా పిచ్ సిద్ధం చేయడంలో తన నియమాలు తప్పడమని పేర్కొన్నారు. కేకేఆర్ కెప్టెన్ అజింక్య రహానె, వరుణ్ చక్రవర్తి, సునీల్ నరైన్ లాంటి కీలక ఆటగాళ్లకు సహాయపడే స్పిన్-ఫ్రెండ్లీ పిచ్ సిద్ధం చేయాలని కోరినా, అది తరచూ పేస్-ఫ్రెండ్లీగా మారి, అధిక స్కోరింగ్ మ్యాచ్‌లకు దారితీస్తుందని క్యాబ్ తెలిపింది.

అయితే, బీసీసీఐ నుండి ఇంకా అధికారికంగా స్పందన రాలేదు, కానీ నివేదికల ప్రకారం, ఈ రోజు ఈడెన్ గార్డెన్స్‌లో జరిగే కేకేఆర్ , గుజరాత్ టైటాన్స్ మధ్య జరిగే మ్యాచ్‌పై హర్ష భోగ్లే-సైమన్ డౌల్ వ్యాఖ్యానించే అవకాశం లేదు. ఇక, ఈ ఏడాది ఐపీఎల్ 2025 ఫైనల్ కూడా మే 25న ఈడెన్ గార్డెన్స్ వేదికపై జరగనుంది, అందువల్ల ఈ నిర్ణయం మరింత ఆసక్తికరంగా మారుతుంది.

## సెంట్రల్ కాంట్రాక్టులో 34 మంది..

## రీఎంట్రీ ఇచ్చిన ఆ ఇద్దరు



స్పోర్ట్స్ న్యూస్ ,21 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): భారత ఆటగాళ్ల సెంట్రల్ కాంట్రాక్టును బీసీసీఐ ప్రకటించింది. కొత్త ఒప్పందంలో మొత్తం 34 మంది ఆటగాళ్లకు చోటు లభించింది. కీలక విషయం ఏమిటంటే ఇషాన్ కిషన్, శ్రేయాస్ అయ్యర్ మళ్ళీ కాంట్రాక్టులోకి తిరిగి వచ్చారు. అదే సమయంలో, చాలా మంది ఆటగాళ్లకు మొదటిసారిగా ఇందులో స్థానం లభించింది. భారత పురుష క్రికెటర్ల సెంట్రల్ కాంట్రాక్ట్ 1 అక్టోబర్ 2024 నుంచి 30 సెప్టెంబర్ 2025 వరకు ఉంటుంది.

### 34 మంది ఆటగాళ్ళు, 4 గ్రేడ్స్..

బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్టులో 34 మంది ఆటగాళ్లను 4 గ్రేడ్‌లుగా విభజించారు. ప్రతి ఆటగాడికి అతని గ్రేడ్ ప్రకారం బీసీసీఐ వార్షిక మొత్తాన్ని ఇస్తుంది. A+ గ్రేడ్ ఆటగాళ్లకు గరిష్ఠంగా రూ. 7 కోట్లు ఇస్తారు. కాగా, ఎ గ్రేడ్ వన్‌లో రూ. 5 కోట్లు పొందుతారు. బి గ్రేడ్ ఆటగాళ్లకు రూ. 3 కోట్లు లభిస్తాయి. సి గ్రేడ్‌లో చేరిన ఆటగాళ్లకు ఏటా ఒక్కొక్కరికి రూ. 1 కోటి లభిస్తుంది.

### A+, A గ్రేడ్‌లలో ఎవరున్నారంటే?

బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్టులో A+ గ్రేడ్‌లో నలుగురు ఆటగాళ్లకు స్థానం కల్పించింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్‌ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజాలను ఈ గ్రేడ్‌లో ఉండగా, ఆరుగురు ఆటగాళ్లను A గ్రేడ్‌లో చేర్చారు. ఇందులో మహ్మద్ సిరాజ్, కేఎల్ రాహుల్, శుభ్‌మాన్ గిల్, హార్దిక్ పాండ్యా, మహ్మద్ షమీ, రిషబ్ పంత్ ఉన్నారు.

### తిరిగొచ్చిన శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్..

కొత్త సెంట్రల్ కాంట్రాక్టులో శ్రేయాస్ అయ్యర్ బి గ్రేడ్‌లో రీఎంట్రీ ఇచ్చాడు. కాగా, శ్రేయాస్‌తో పాటు, ఈ గ్రేడ్‌లో చేర్చబడిన మరో నలుగురు ఆటగాళ్ళు సూర్యకుమార్ యాదవ్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యశస్వి జైస్వాల్ చోటు దక్కించుకున్నారు.

### సి గ్రేడ్‌లో మొత్తం 19 మంది ఆటగాళ్ళు..

ఇక సి గ్రేడ్‌లో మొత్తం 19 మంది ఆటగాళ్లు చోటు దక్కించుకున్నారు. వీరిలో ఇషాన్ కిషన్ ఒకడు. ఇషాన్ కిషన్‌తో పాటు రింకూ సింగ్, తిలక్ వర్మ, రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబే, రవి బిష్ణోయ్, వాషింగ్టన్ సుందర్, ముఖేష్ కుమార్, సంజు శాంసన్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, రజత్ పాటిదార్, ధ్రువ్ జురెల్, సర్ఫరాజ్ ఖాన్, నితీష్ కుమార్ రెడ్డి, అభిషేక్ శర్మ, ఆకాశ్ దీప్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా ఉన్నారు.

ఇన్: ధృవ్ జురెల్, సర్ఫరాజ్ ఖాన్, నితీష్ కుమార్ రెడ్డి, ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ, ఆకాష్ దీప్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా, శ్రేయాస్ అయ్యర్.

ఔట్: శార్దూల్ ఠాకూర్, జితేష్ శర్మ, కేఎస్ భరత్, అవేశ్ ఖాన్

## నాగపురి రమేశ్‌పై సస్పెన్షన్ వేటు



భారత అథ్లెటిక్స్‌లో మరో కుదుపు. ద్రోణాచార్య అవార్డు గ్రహీత, నేషనల్ జూనియర్ అథ్లెటిక్స్ చీఫ్ కోచ్‌గా వ్యవహరిస్తున్న నాగపూరి రమేశ్‌పై నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (నాడా) సస్పెన్షన్ వేటు వేసింది. రమేశ్ దగ్గర శిక్షణ తీసుకున్న ఇద్దరు అథ్లెట్లు డోప్ టెస్టుకు నిరాకరించారనీ, ఆ విషయంలో ఆయన హస్తముందన్న ఆరోపణలతో నాడా నాగపురిపై తాత్కాలిక నిషేధం విధించింది. రమేశ్‌తో పాటు మరో ఇద్దరు కోచ్‌లు కరమ్‌వీర్ సింగ్, రాకేశ్ సైతం సస్పెన్షన్‌కు గురయ్యారు. కోచ్‌లే గాక ఏడుగురు అథ్లెట్లపైనా నాడా కొరడా ఝుళిపించింది. డోప్ టెస్టులను దాటవేసినందుకు గాను పరాస్ సింఘాల్, పూజా రాణి, నలబోతు షణ్ముగ శ్రీనివాస్, చెల్మి ప్రత్యూష, శుభమ్ మహర, కిరణ్, జ్యోతి పైనా వేటు పడింది.

తెలుగు రాష్ట్రాల్లో దీప్తి జివాంజి, ద్యుతి చంద్, నందిని వంటి మట్టిలో మాణిక్యాలను వెలికితీసి వారిని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దిన రమేశ్.. హైదరాబాద్‌లోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (శాయ్) నుంచి 2023లో జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ కోచ్‌గా వెళ్లారు. వరంగల్ జిల్లాకు చెందిన ఆయన.. తెలుగు రాష్ట్రాల నుంచి ద్రోణాచార్య అవార్డు (2016లో) పొందిన తొలి కోచ్‌గా గుర్తింపు పొందారు. సుమారు రెండున్నర దశాబ్దాలుగా ఆయన కోచింగ్ బాధ్యతలను నిర్వర్తిసున్నారు. హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు అథ్లెట్ల డోప్ టెస్టుల విషయంలో రమేశ్ వారికి సహకరించారని, వారినుంచి శాంపిల్స్ తీసుకోకుండా దాటవేయడంలో ఆయన పాత్ర ఉందని ఆరోపణలున్నాయి.ఈ నేపథ్యంలో 2021, నాడా యాంటీ డోపింగ్ రూల్స్‌లోని ఆర్టికల్ 2.9 ప్రకారం రమేశ్ సస్పెన్షన్‌కు గురయ్యారు. ఒక కోచ్‌పై సస్పెన్షన్ వేటు పడటం ఇదే మొదటిసారి కాదు. 2022లో ముంబైకి చెందిన అథ్లెటిక్స్ కోచ్ మిక్కీ మెనెజెస్.. తన ట్రైనీ కృతికి నిషేధిత ఉత్ప్రేరకాలు ఇచ్చినందుకు గాను అతడిపై రెండేండ్ల నిషేధం పడింది. అయితే రమేశ్‌పై వేటు వేసిన నాడా.. అది ఎంతకాలం అనేదానిపై మాత్రం స్పష్టతనివ్వలేదు.

### నేను ఏ తప్పూ చేయలేదు: రమేశ్

‘నేనెప్పుడూ తప్పుడు పనులు చేయలేదు. చేసినవారినీ ప్రోత్సహించలేదు. ఇరు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతిభావంతులైన పేద క్రీడాకారులను వెలికితీసేందుకు నా జీవితాన్ని ధారపోశా. ఈ విషయం (నాడా

## ఎదురులేని హంపి

స్పోర్ట్స్ న్యూస్ ,21 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): అంతర్జాతీయ చెస్ సమాఖ్య (ఫిడే) మహిళల గ్రాండ్‌ప్రి సిరీస్ ఐదో అంచె చెస్ టోర్నమెంట్‌లో భారత స్టార్ గ్రాండ్‌మాస్టర్, ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణి కోనేరు హంపి జోరు కొనసాగుతోంది.




మంగోలియాకు చెందిన అంతర్జాతీయ మాస్టర్ (ఐఎం) బత్కుయాగ్ మున్‌గున్‌తుల్‌తో ఆదివారం జరిగిన ఆరో రౌండ్ గేమ్‌లో నల్ల పావులతో ఆడిన హంపి 33 ఎత్తుల్లో గెలుపొందింది. ఈ టోర్నీలో హంపికిది మూడో విజయం కావడం విశేషం. మరో మూడు గేమ్‌లను ‘డ్రా’ చేసుకున్న హంపి 4.5 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. భారత్‌కే చెందిన మరో స్టార్ గ్రాండ్‌మాస్టర్, హైదరాబాద్‌కు చెందిన ద్రోణవల్లి హారిక, ప్రపంచ జూనియర్ చాంపియన్ దివ్య దేశ్‌ముఖ్‌ల మధ్య జరిగిన ఆరో రౌండ్ గేమ్ ‘డ్రా’గా ముగిసింది. 27 ఎత్తులయ్యాక గేమ్‌లో ఫలితం తేలే అవకాశం లేకపోవడంతో ఇద్దరూ ‘డ్రా’కు అంగీకరించారు. భారత్‌కే చెందిన మరో గ్రాండ్‌మాస్టర్ వైశాలి రమేశ్‌బాబు రెండో పరాజయాన్ని చవిచూసింది. జు జినెర్ (చైనా)తో జరిగిన ఆరో రౌండ్ గేమ్‌లో వైశాలి 41 ఎత్తుల్లో ఓడిపోయింది. మెలియా సలోమి (జార్జియా)తో జరిగిన మరో గేమ్‌లో పొలీనా షువలోవా (రష్యా) 45 ఎత్తుల్లో గెలిచింది. నుర్గుల్ సలీమోవా (బల్గేరియా), అలీనా కష్లిన్‌స్కాయా (పోలాండ్) మధ్య జరిగిన మరో గేమ్ 67 ఎత్తుల్లో ‘డ్రా’గా ముగిసింది. పది మంది అగ్రశ్రేణి క్రీడాకారిణుల మధ్య తొమ్మిది రౌండ్‌లపాటు ఈ టోర్నీ జరుగుతోంది. ఆరో రౌండ్ తర్వాత జు జినెర్ ఐదు పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

దివ్య దేశ్‌ముఖ్ నాలుగు పాయింట్లతో మూడో స్థానంలో, ద్రోణవల్లి హారిక మూడు పాయింట్లతో ఐదో స్థానంలో ఉన్నారు. నేడు జరిగే ఏడో రౌండ్ గేముల్లో సలోమితో సలీమోవాబీ అలీనాతో వైశాలిబీ జు జినెర్‌తో హంపిబీ మున్‌గున్‌తుల్‌తో దివ్య దేశ్‌ముఖ్‌బీ పొలీనాతో హారిక తలపడతారు.

మంగళవారం 22 ఏప్రిల్ 2025

# సినిమా న్యూస్

epaper.krtvnews.com

## సన్నీ డియోల్ జాట్ మూవీ.. బాక్సాఫీస్ వద్ద సెంచరీ!



బాలీవుడ్ స్టార్ సన్నీ డియోల్ హీరోగా నటించిన యాక్షన్ చిత్రం జాట్ . ఈ సినిమాకు టాలీవుడ్ డైరెక్టర్ గోపిచంద్ మలినేని దర్శకత్వం వహించారు. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ మేకర్స్ నిర్మించారు. తెలుగు సినిమా కథతో తెరకెక్కించడంతో అభిమానుల భారీ అంచనాల మధ్య ఈ సినిమాల విడుదలైంది. ఈనెల 10న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో రాణించలేకపోతోంది.

తాజాగా ఈ మూవీ వసూళ్లను మైత్రి మూవీ మేకర్స్ వెల్లడించింది. ఈ విడుదలైన 11 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.102 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ సాధించినట్లు ట్వీట్ చేసింది. ఈ మార్క్ చేరుకునేందుకు దాదాపు 11 రోజులు పట్టింది. తొలిరోజు కేవలం రూ.11 కోట్లకే పరిమితమైన జాట్ .. నాలుగు రోజులైనా యాభై కోట్ల మార్క్ దాటలేకపోయింది. ప్రపంచవ్యాప్తంగా మూడు రోజుల్లో కేవలం రూ.32.20 కోట్ల గ్రాస్ రాబట్టిన ఈ చిత్రం.. నాలుగు రోజుల్లో కేవలం రూ.49.3 కోట్లకు పైగా వసూళ్లకే పరిమితమైంది. కాగా.. ఈ చిత్రం విలన్‌గా రణ్‌దీప్ హుడా నటించారు.

## రామ్ పోతినేనితో డేటింగ్..? స్పందించిన భాగ్యశ్రీ బోర్సే!



తన అందం, అభినయంతో తొలి సినిమాతోనే అందరికీ అభిమాన నటిగా మారారు భాగ్యశ్రీ బోర్సే . ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. కొన్ని రోజుల నుంచి సోషల్ మీడియాలో ఆమె పేరు ట్రెండింగ్ అవుతోంది. దీనికి కారణం యంగ్ హీరో రామ్ పోతినేనితో ఆమె డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు ప్రచారం కావడమే.

వీరిద్దరూ కలిసి ఓ సినిమాలో లో నటిస్తోన్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కినప్పటి నుంచి వీరిద్దరిపై రూమర్స్ ప్రారంభమయ్యాయి. తాజాగా వీరిద్దరూ షేర్ చేసిన ఫొటోల్లో బ్యాక్‌గ్రౌండ్ ఒకేలా ఉండడంతో ఈ ప్రచారం జోరందుకుంది. ఆ ఫొటోలు చూసిన నెటిజన్‌లు 'ఒకే గదిలో ఫొటో దిగారా' అంటూ కామెంట్స్ పెడుతున్నారు. మరొక నెటిజన్ ఇంకాస్త వివరంగా 'మీ చేతికి ఉంగరం ఉంది. అది ఎవరు తొడిగారు?' అని అడిగారు. దీనికి భాగ్యశ్రీ స్పందిస్తూ.. 'అది నేనే కొనుక్కున్నాను' అని రిప్లై పెట్టారు. ప్రస్తుతం వారి ఫొటోలతో పాటు ఆమె రిప్లై కూడా ఆసక్తిగా మారింది.

ప్రస్తుతం వీరిద్దరూ మహేశ్‌బాబు.పి దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. ఇందులో సాగర్‌గా రామ్ కనిపించనుండగా.. మహాలక్ష్మి పాత్రలో భాగ్యశ్రీ అలరించనున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ ఒక షెడ్యూల్ పూర్తి చేసుకుంది. దీనితో పాటు దుల్కర్ సల్మాన్ ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న 'కాంత' లోనూ భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నారు. ఇందులో రానా కీలకపాత్ర పోషిస్తున్నారు.

## ఆ సినిమా ఏడిపించింది.. ఇది నవ్విస్తుంది: ఆమిర్‌ఖాన్

బుద్ధిమాంద్యం పిల్లల్లోని అసాధారణ ప్రతిభను వెలికితీయాలనే కథాంశంతో రూపొందిన చిత్రం 'తారే జమీన్ పర్'. ఆమిర్ ఖాన్ స్వీయ దర్శకత్వంలో ఇది తెరకెక్కి సూపర్ హిట్‌గా నిలిచింది. దీనికి సీక్వెల్‌గా 'సితారే జమీన్ పర్' రానున్న విషయం తెలిసిందే. తాజాగా ఆమిర్ దీని గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇది మొదటి పార్ట్‌కు పూర్తి భిన్నంగా ఉంటుందన్నారు.



"ప్రస్తుతం 'సితారే జమీన్ పర్' సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్ర కథంతా దివ్యాంగులపైనే ఆధారపడి ఉంటుంది. తారే జమీన్ పర్ మిమ్మల్ని ఏడిపించింది. ఇది మీ అందరినీ నవ్విస్తుంది. అలాగే మొదటిభాగంలో నేను సున్నితమైన భావాలున్న వ్యక్తిగా కనిపించాను. ఇందులో దానికి పూర్తి వ్యతిరేకంగా కనిపిస్తాను. రాజకీయ నాయకులతోనూ దురుసుగా ఉంటాను. కుటుంబసభ్యులతో గొడవపడుతూ అందరినీ అవమానిస్తాను. ఎన్నో అంతర్గత సమస్యలతో బాధపడుతున్న వ్యక్తి మంచిగా ఎలా మారతాడు అనే అంశం ఆధారంగా ఇది రూపొందింది" అని తెలిపారు.

2007లో 'తారే జమీన్ పర్' విడుదలైంది. డైస్లెక్సియా కారణంగా చదువుకోవడంలో ఇబ్బందులు పడుతున్న ఇషాన్ అనే బాలుడి చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుంది. దీనికి సీక్వెల్‌గా 'సితారే జమీన్ పర్'ను 2023లో ప్రకటించారు. ఇప్పటికే దీని షూటింగ్ పూర్తయింది . త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.

## 'హిట్ 3' అంగీకరించడానికి కారణమిదే

'హిట్' యూనివర్స్‌లో భాగంగా రూపొందుతోన్న సరికొత్త చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. నాని కథానాయకుడిగా శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా సిద్ధమవుతోంది. ఇందులో నాని సరసన శ్రీనిధి శెట్టి నటిసోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ చిత్రాన్ని అంగీకరించడానికి కారణాన్ని వివరించారు.

"ఈ స్క్రిప్ట్ నా దగ్గరకు రాగానే క్షణం కూడా ఆలోచించకుండా అంగీకరించాను. నాని అంటే ఓ బ్రాండ్. ఆయన సినిమాలో ఆఫర్ వచ్చినప్పుడు ప్రశ్నలు అడగకుండా అంగీకరించాలి. నేను ఇందులో ఆయన భార్యగా కనిపించనున్నాను. నేను ప్రోమోస్‌లో ఎక్కువగా కనిపించలేదు. కానీ, నా పాత్ర చాలా శక్తిమంతమైనది" అని చెప్పారు. ఇందులో నాని కూడా పవర్‌ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో అర్జున్ సర్కార్‌గా కనిపించనున్నారు. మే 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.



## ఉపేంద్రలాంటి పాత్ర చేయాలని ఉంది : సంపూర్ణేష్ బాబు



సంపూర్ణేష్ బాబు, సంజోష్ హీరోలుగా మన్‌మోహన్ మేనంపల్లి దర్శకత్వంలో చంద్ర చగంలా నిర్మించిన చిత్రం 'సోదరా'. ఈ చిత్రం ఈ నెల 25న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో సంపూర్ణేష్ బాబు మాట్లాడుతూ%-% "అన్నదమ్ముల అనుబంధాన్ని 'సోదరా' గొప్పగా చూపించనుంది. మంచి కుటుంబ కథా చిత్రం ఇది. మన జీవితాల్లోని సంఘటనలు గుర్తుకు వస్తాయి.

నేను నరసింహాచారి (సంపూర్ణేష్ బాబు అసలు పేరు)లా ఎలా ఉంటానో ఈ సినిమాలో అలా చేశాను. ఈ సినిమాలో భావోద్వేగాలతో పాటు హాస్యం కూడా ఉంది. ప్రస్తుతం కొన్ని సినిమాలతో పాటు 'సూపర్ సుబ్బు' అనే వెబ్ సిరీస్‌లో నటిస్తున్నాను. ఇక నాకైతే 'ఏ' సినిమాలో ఉపేంద్రలాంటి పాత్ర చేయాలని ఉంది" అని తెలిపారు.

సంజోష్ మాట్లాడుతూ – "సోదరా'లో అమాయకుడైన అన్నగా సంపూర్ణేష్ బాబు, అప్‌డేటెడ్ తమ్ముడు పాత్రలో నేను నటించాం. ఈ సినిమాతో ప్రేక్షకులను నవ్విస్తాం... ఏడిపిస్తాం. ఇక నేను హీరోగా జూన్‌లో ఓ కొత్త సినిమా ప్రారంభం కానుంది. ఇందులో ఇగోయిస్ట్ ?పోలీసాఫీసర్‌గా కనిపిస్తా. ఇగోయిస్ట్ ?పోలీసాఫీసర్‌కి, ఓ కామన్‌మ్యాన్‌కి మధ్య జరిగే పోరే ఈ సినిమా" అన్నారు.

## ఉజ్జయినీ మహాకాళేశ్వర్ సేవలో యశ్..

కన్నడ స్టార్ హీరో యశ్ తాజాగా ఉజ్జయినీ మహాకాళేశ్వర్ దేవాలయాన్ని సందర్శించారు. సోమవారం ఉదయం స్వామి వారి సేవలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తాను పరమేశ్వరుడిని ఎక్కువగా ఆరాధిస్తుంటానని చెప్పారు. స్వామి సేవలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. అందరి సంక్షేమం కోసం తాను పూజలు చేశానని వెల్లడించారు.



యశ్ ప్రస్తుతం 'టాక్సిక్' కోసం వర్క్ చేస్తున్నారు. మలయాళ దర్శకురాలు గీతూమోహన్ దాస్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. సినిమా చిత్రీకరణ ప్రస్తుతం ముంబయిలో జరుగుతోంది. త్వరలోనే సినిమాకు సంబంధించిన కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. 'టాక్సిక్' తర్వాత ఆయన 'రామాయణ' ప్రాజెక్ట్‌లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఇందులో ఆయన రావణుడిగా కనిపించనున్నారు. ఆ సినిమా సెట్‌లోకి అడుగుపెట్టడానికి ముందు పరమేశ్వరుడి ఆశీస్సులు తీసుకోవాలనే ఉద్దేశంతోనే యశ్ ఉజ్జయినీ వెళ్లారని పలు కథనాలు ప్రచురితమయ్యాయి.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com